



www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 28 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 213 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## మంగళవారం చనిపోతున్నారని ప్రజల వనవాసం


సూర్యాపేట అక్టోబరు 27 ((అక్షరంన్యూస్) )

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో ప్రతీ మంగళవారం ఒకరు చనిపోతున్నారని, కీడు సోకిందని భావిస్తూ ఆ వార్డు ప్రజలు ఆదివారం వనవాసం వెళ్లారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 20వార్డు (జమ్మిగడ్డ)లో నె ల రోజుల వ్యవధిలో ఆరుగురు వ్యక్తులు వివిధ కారణాలతో మృతి చెందారు. వీరంతా మంగళవారం

➤ మిగతా 2వ పేజీలో..

# కుల గణనకు రెడీ

- కుల గణనకు రెడీ
- సిరిసిల్ల మున్సిపాలిటీ
- వచ్చే నెల 4 నుంచి ఇంటింటి సర్వే
- నేడు హైదరాబాద్‌లో మాస్టర్ ట్రెయినర్లకు శిక్షణ
- జిల్లా నుంచి సీపీవోతోపాటు ఐదుగురు ట్రెయినర్లకు పిలుపు
- 1400 మంది ఎమ్యూనేటర్ల నియామకానికి అవకాశం
- 150 కుటుంబాలకు ఒక ఎమ్యూనేటర్
- ప్రభుత్వ శాఖల్లో పనిచేసే సిబ్బంది వివరాల సేకరణ
- స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అభిప్రాయ సేకరణ



**స్థానిక ఎన్నికలతోపాటు రాష్ట్ర అభివృద్ధి, నూతన పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేకు సంబంధించి కసరత్తు పూర్తి చేశారు. ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభించే దిశగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.**

హైదరాబాద్, అక్టోబర్ 27(అక్షరంన్యూస్)

స్థానిక ఎన్నికలతోపాటు రాష్ట్ర అభివృద్ధి, నూతన పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేకు సంబంధించి కసరత్తు పూర్తి చేశారు. ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభించే దిశగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సర్వేకు సంబంధించిన ఎమ్యూనేటర్లు, ప్లానింగ్‌ను సిద్ధం చేశారు. జిల్లాలో 1300 వరకు బ్లాక్‌లు ఏర్పాటు చేసి దాని ద్వారా 150 కుటుంబాలకు ఒక ఎమ్యూనేటర్‌కు నియమించి సర్వే చేయనున్నారు. ఇందుకోసం జిల్లాలోని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న ఉద్యోగుల వివరాలను సేకరించారు. సర్వే కోసం 1400 మంది ఎమ్యూనేటర్‌లను ఉపయోగించనున్నారు.

➤ మిగతా 2వ పేజీలో..

# దొరికిన దొంగలు ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు

మంత్రి పొన్నం



హైదరాబాద్, అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

మందు పార్టీలో తాగి దొరికిన కేసులో సమర్థించుకోవడం, బుకాయిస్తే తప్పు ఒప్పయితదా ? కేటీఆర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో జరిగిన ఘటనలపై కేటీఆర్ తప్పేమి లేదన్నట్లుగా, మాదక ద్రవ్యాలు స్వీకరించడం మా జన్మహక్కనే విధంగా మాట్లాడారని మంత్రి కౌంటర్ ఇచ్చారు.

స్థానికుల ఫిర్యాదు మేరకే పోలీసులు ఫాంహౌస్‌పై దాడులు నిర్వహించారని. దొరికిన దొంగలు ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా కేటీఆర్ మాట్లాడడం సరికాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో పెద్దయెత్తున మద్యం దొరకడాన్ని సమర్థించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజాహిత కార్యక్రమాల్లో ఉన్నారని, ఎలాంటి కక్ష సాధింపులు ఉండవని కూడా పొన్నం స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై బీజేపీ స్టాండ్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. దొరికిన దొంగలు మళ్ళీ సమర్తించుకునే విధంగా ప్రభుత్వాన్ని బదనం చేస్తున్నారు తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పు ఒప్పవ్వదుపోలిసులు విధి నిర్వహణలో స్థానికుల పిర్యాదు మేరకు రైడ్ చేస్తే దొరికిన రాజకీయ పెద్దల బంధువులు అది ఒప్పు అన్నట్లుగా విమర్శించే విధంగా జరుగుతుంది!

## ఫ్యామిలీ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరిస్తున్నారు..

- మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై బురదజల్లడంలో భాగంగానే కేటీఆర్ బావమరిదిపై డ్రగ్స్ కేసంటూ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే జన్వాడ ఫాంహౌజ్‌లో డ్రగ్స్ పార్టీలు జరిగాయంటూ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తోందని అన్నారు.

“రాజ్ పాకాల నివాసంలో ఫ్యామిలీ ఫంక్షన్ ఉన్నదని ముందుగానే ప్రభుత్వ పెద్దలకు తెలుసు అని, గత రెండు రోజుల నుంచి రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం శని, ఆదివారాల్లో బాంబులు పేలుతాయని అనడం, చెప్పినట్లుగానే ఇళ్లపై దాడులు చేయడం చూస్తే, ముందస్తు ప్రణాళికగా ఇది ప్రభుత్వం రూపొందించిన స్కెచ్ అని స్పష్టం అవుతోంది.

ఫ్యామిలీ ఫంక్షన్‌పై దాడిచేసి దాన్ని రేవ్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. వృద్ధులు, చిన్నపిల్లలు, భార్యాభర్తలు ఉన్న ఫ్యామిలీ ఫంక్షన్‌ను డ్రగ్స్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కేటీఆర్, ఆయన సతీమణి గానీ ఆ ఫ్యామిలీ ఫంక్షన్‌కి వెళ్లకపోయినా వెళ్లినట్టు చిత్రీకరించడం గర్హనీయం. కేటీఆర్ వ్యక్తిత్వాన్ని, ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరేమీ కాదు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగవద్దని, నిజాయితీగా ఉన్నది ఉన్నట్టు చెప్పాలని, వ్యవస్థపై అపనమ్మకం కలిగేలా ప్రవర్తించవద్దని నా విజప్తి.

రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుంచి దృష్టిమళ్లించేందుకే ఈ డ్రామా ఆడుతున్నారు. రాజకీయాల్లో నేరుగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని చీప్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నాను.” ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ కంపెనీ

అమరావతి,అక్టోబర్ 27(అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సంజయ్ గోయెంకా, సంస్థ డైరెక్టర్ ఆశిష్ గోయెంకా ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. ఇటీవల ఏపీలో వరదలు బీభత్సం సృష్టించి నేపథ్యంలో, వరద బాధితుల సహాయార్థం వారు రూ.1 కోటి విరాళం తాలూకు చెక్ ను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా తన ఎక్స్(ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ సంస్థ పామాయిల్ శుద్ధి రంగంలో అగ్రగామి కంపెనీగా ఉందని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ సౌకర్యంతో రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, తద్వారా రాష్ట్రంలో తమ వ్యాపార విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నారని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో వివరించారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక ఈ చిల్లర వేషాలు.. కేటీఆర్




హైదరాబాద్, అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తోందని, ఇలాంటి బెదిరింపులకు తాము భయపడబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. జన్వాడ రాజ్ పాకాల ఇంట్లో జరిగిన ఫ్యామిలీ ఫంక్షన్ ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుంటే.. వాటిపై బీఆర్ఎస్ మానసిక దెబ్బ తీసేలా

➤ మిగతా 2వ పేజీలో..

## మహారాష్ట్రలో ఒంటరిగా గెలవలేం..


అంగీకరించిన డిప్యూటీ సీఎం ఫడ్నవీస్



హైదరాబాద్, అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా విజయం సాధించలేదని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం- బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా విజయం సాధించలేదని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం- బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేర్కొన్నారు. కానీ, అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఓ టీవీ చానెల్ నిర్వహించిన సదస్సులో ఆయన చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఆచరణాత్మకంగా వ్యవహరించాలని అన్నారు. మహాయుతి పక్షాలు బీజేపీతోపాటు సీఎం ఏక్ నాథ్ షిండే సారధ్యంలోని శివసేన, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ ఎన్నికల్లో వజియం సాధిస్తాయని ఫడ్నవీస్ పేర్కొన్నారు. మూడు పార్టీలు సాధించే ఓట్లతో తప్పక విజయం సాధిస్తామని అని చెప్పారు. ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగ పడి తిరుగుబాటు అభ్యర్థులుగా మారే పరిస్థితిపై ఫడ్నవీస్ స్పందిస్తూ.. కొందరు నేతలకు అవకాశం లభించక పోవడం కాస్త బాధగానే ఉందని చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాలకు బీజేపీ 121 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

➤ మిగతా 2వ పేజీలో..



## మనీ భవిష్యత్ అంతా డిజిటల్‌మయమే..

తేల్చి చెప్పిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్..

**భవిష్యత్‌లో డిజిటల్ మనీ లావాదేవీలే జరుగుతాయని, ఏ ఒక్కరూ దాని నుంచి తప్పించుకోలేరని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు.**

➤ మిగతా 2వ పేజీలో..



## ఆమ్రపాలితో సహా ఆ ఐఏఎస్‌లకూ కొత్త పోస్టింగ్‌లు

అమరావతి అక్టోబర్ 27(అక్షరంన్యూస్)

తెలంగాణ నుంచి కేంద్ర ఆదేశాల మేరకు ఏపీకి వెళ్లిన ఐఏఎస్ అధికారులకు కూటమి ప్రభుత్వం కీలక పోస్టింగ్‌లు ఇచ్చింది. ఆమ్రపాలిని టూరిజం ఎండీగా ఏపీ ప్రభుత్వం నియమించింది%ొ% దాంతోపాటు ఆమెకు టూరిజం అథారిటీ సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

వైద్యఆరోగ్య శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణ నియమితులవ్వగా.. ఆమెకు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్ నియమితులయ్యారు. దీంతో ఎంఎం నాయక్‌ను అదనపు బాధ్యతల నుంచి తొలగిస్తూ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

అలాగే, ఆర్కియాలజీ అండ్ మ్యూజియం కమిషనర్ జి.వాణీమోహన్‌ను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా వాణీమోహన్‌కు బాధ్యతలు కూడా అప్పగించారు.

ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోలా భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, తెలంగాణ నుంచి ఏపీ కేడర్‌కు వెళ్లిన రోనాల్డ్ రోస్‌కు ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు.

# కుల గణనకు రెడీ

➤ మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో 2014లో సమగ్ర సర్వే చేసినా కులగణనకు సంబంధించి దమాషాను వెల్లడించలేదు. ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జనరల్, రిజర్వేషన్ల ఖరారు కోసం కులగణన దోహదపడనుంది. కులగణనపై అన్ని రాజకీయ పక్షాలు, ప్రజల్లో ఆసక్తి ఏర్పడింది.

### నేడు మాస్టర్ ట్రెయినర్లకు శిక్షణ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్రసర్వే కులగణనకు సంబంధించి మాస్టర్ ట్రెయినర్లకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల భవనంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం జిల్లా నుంచి సీపీవోతోపాటు మరో ఐదుగురు ప్రణాళిక సంఘానికి సంబంధించిన వారు మాస్టర్ ట్రెయినర్లుగా శిక్షణకు వెళ్తున్నారు. కులగణన జిల్లా ప్రణాళికా సంఘం పర్యవేక్షణలోనే సాగనుంది. రెండు నెలల పాటు పకడ్బందీగా కులగణన జరగనుంది. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా 171 రెవెన్యూ గ్రామాలు, 327 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. ఇందులో 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 5 లక్షల 52 వేల 37జనాభా ఉంది. ఇందులో పురుషులు 2,74,109 మంది, మహిళలు 2,77,928 మంది ఉన్నారు. కుటుంబాలు 1,38,992 ఉన్నాయి. ఇందులో ఎస్సీలు 1,02,110 మంది ఉండగా పురుషులు 50,290, మహిళలు 51,820, ఎస్టీలు 22,990 మంది ఉండగా పురుషులు 11,342, మహిళలు 11,648 మంది ఉన్నారు. సెన్సెస్ జరగకపోవడంతో కుటుంబాల సంఖ్య పెరిగింది. దానికి అనుగుణంగానే సర్వేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

### సర్వేలో సేకరించే వివరాలు

సమ్రగ సర్వే కులగణనను నవంబరు 4న ప్రారంభించనున్నారు. సర్వేలో ఒక ఎమ్యూనేటర్ 150 ఇళ్లకు వెళ్లి సర్వే చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సర్వేకు సంబంధించిన ప్రశ్నావళిని మంత్రి మండలి ఆమోదించింది. సర్వేకు సంబంధించిన పూర్తి మార్గనిర్దేశనం ఈ నెల 28న కలెక్టర్లతో సీఎం నిర్వహించే కాన్ఫరెన్స్‌లో వెల్లడి కానుంది. ప్రతీ ఇంటికి వెళ్లి నిర్వహించే సర్వేలో 7 పేజీలతో 54 ప్రశ్నలతో వివరాలు సేకరించనున్నట్లు సమాచారం. కుటుంబ యజమాని నుంచి మొదలుకొని అతనికి సంబంధం ఉన్న వారి కులం, ఉప కులం, మాతృభాష, విద్య, ఆస్తుల వివరాలు, రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొందిన వివరాలు, ఇలా అనేక వివరాలను సేకరించనున్నారు. అధికారులకు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాలేదు. సోమవారం జరిగే శిక్షణలో పూర్తి వివరాలు అందిస్తారని భావిస్తున్నారు.

### వచ్చే నెల 1న బీసీ కమిషన్ రాక

కరీంనగర్‌లో వచ్చే నెల 1న బీసీ కమిషన్ బృందం స్థానిక సంస్థల్లో కల్పించే రిజర్వేషన్ల ప్రక్రియపై అభిప్రాయాలను సేకరించనుంది. కరీంనగర్ కలెక్టరేట్‌లో నవంబరు 1న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ, బీసీ వెల్ఫేర్ కమిషనర్ల బృందం అభిప్రాయాలను సేకరించనుంది. నిర్దేశిత నమూనాలను సంబధించి వెరిఫికేషన్ అఫ్‌డెవిట్ అరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషల్లో ఇచ్చే విధంగా సూచనలు చేశారు. కులగణన, రిజర్వేషన్లపై అభిప్రాయాల సేకరణతో జిల్లాలో సందడిగా మారింది.

# రాజకీయంగా ఎదుర్కోలేక ఈ చిల్లర వేషాలు.. కేటిఆర్

➤ మొదటి పేజీ తరువాయి

మా కుటుంబ సభ్యులపై కేసులు పెడుతోంది. జన్వాడలో నా బావమరిది విల్లా కాదు. ఇల్లు. నా బావమరిది రాజ్ పాకాల ఉంటున్న సొంత ఇంట్లో దీపావళి పండుగ సందర్భంగా దావత్ చేసుకోవడం తప్పా? గృహ ప్రవేశం సందర్భంగా బంధువులను పిలిచి దావత్ ఇచ్చారు. కొందరు రేవ్‌పార్టీ అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు.

అటు ప్రభుత్వం, మీడియా,సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా? వృద్ధులు, చిన్న పిల్లలతో సహా కుటుంబం మొత్తం బంధుమిత్రులతో కలిసి ఉంటే దాన్ని రేవ్ పార్టీ అని ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు'అని కేటీఆర్ మండిపడ్డారు. ఆ ఫంక్షన్‌కు, నేను గాని, నా భార్య గానీ హాజరు కాలేదని అన్నారు , అయినప్పటికీ మేం ఇద్దరం హాజరై, దాడి జరిగితే గోడ దూకి పారి పోయినట్లు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

### దావత్ చేసుకుంటే తప్పా

దావత్ చేసుకుంటే తప్పా అని ప్రశ్నించారు. కావాలనే తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరుస వైఫల్యాలు చెందిందని విమర్శించారు. ఇచ్చిన 6 గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 11 నెలల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. 11 నెలల కాంగ్రెస్ వైఫల్యాలను బయటపెడుతున్నామని చెప్పారు. రాజకీయంగా తమను ఎదుర్కోలేకపోతున్నారని అన్నారు. తమ ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఉదయం లిక్కర్ కేసు..సాయత్రం డ్రగ్స్ కేసు

'కుట్రలతో మా గొంతు నొక్కుతున్నారు. మా కుటుంబ సభ్యులపై కేసులు బనాయిస్తున్నారు. కుట్రలతో మా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు..చిల్లర పనులు, కేసులకు భయపడం. అది ఫామ్‌హౌస్ మా బావమరిది రాజ్ పాకాల ఇల్లు. పార్టీలో చిన్న పిల్లలు కూడా ఉన్నారు. అది ఫ్యామిలీ ఫంక్షన్ మాత్రమే. గృహ ప్రవేశం సందర్భంగా జరిగిన ఫంక్షన్. పార్టీలో ఎలాంటి డ్రగ్స్ దొరకలేదు.

దావత్‌లో 13 మందికి నెగిటివ్ వస్తే ఒకరికే పాజిటివ్ వచ్చిందంట. ఆ వ్యక్తి ఎక్కడ డ్రగ్ తీసుకున్నారో విచారించాలి. సోదాల పేరుతో ఇబ్బందులు పెడితే ఊరుకోం. ఉదయం ఎక్సైజ్ కేసు.. సాయంత్రానికి డ్రగ్స్ కేసుగా ఎలా మారింది. డ్రగ్స్ ఎవరు, ఎక్కడ తీసుకున్నారో తెలుసుకోవాలి.

కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు కూడబలుక్కుని మాట్లాడుతున్నాయి. నా బావమరిదికి డ్రగ్ టెస్టులో నెగిటివ్ వచ్చింది. నేను వెనక్కి తగ్గేది లేదు.. కాంగ్రెస్‌ను నిలదీస్తూనే ఉంటాం. చేతనైతే రాజకీయంగా తలపడండి. ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టండి" అని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మనీ భవిష్యత్ అంతా డిజిటల్‌మయమే..

**తేల్చి చెప్పిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్..**

**భవిష్యత్‌లో డిజిటల్ మనీ లావాదేవీలే జరుగుతాయని, ఏ ఒక్కరూ దాని నుంచి తప్పించుకోలేరని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు.**

హైదరాబాద్, అక్టోబర్ 27 **అక్షరం న్యూస్)**

భవిష్యత్‌లో డిజిటల్ మనీ లావాదేవీలే జరుగుతాయని, ఏ ఒక్కరూ దాని నుంచి తప్పించుకోలేరని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. జీ-30 వార్షిక అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ సీమాంతర చెల్లింపుల కోసం సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీల చెల్లింపులకు వసతులు కల్పిస్తూ బహుళ పక్ష సహకారం అవసరం అన్నారు. శనివారం రాత్రి వాషింగ్టన్ డీసీలో జరిగిన సదస్సులో శక్తికాంత దాస్ మాట్లాడుతూ 'వివిధ రూపాల్లో తక్కువ ఖర్చుతో వేగంగా, ఇన్‌స్టంటేనియస్‌గా సీమాంతర నిధుల బదిలీకి సీబీడీటీకి అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ముందడుగు వేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో బహుళ పక్ష ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంది' అని అన్నారు.

మనీ, చెల్లింపుల భవిష్యత్ పై జరిగిన ప్యానెల్ చర్చాగోష్టిలో శక్తికాంత దాస్ పాల్గొన్నారు. ఈ చర్చాగోష్టిలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఆండ్రూ బైలీ, బీఐఎస్ జనరల్ మేనేజర్ (బ్యాంక్ ఆఫ్ మెక్సికో మాజీ గవర్నర్) అగస్టింగ్ కార్ స్టెన్స్ పాల్గొన్నారు. సీబీడీసీ ప్రమోషన్‌లో, ప్రత్యేకించి డిజైనింగ్‌లో ప్రతి అంశంలోనూ బహుళ పక్ష సహకారం అవసరం అని పిలుపునిచ్చారు. 'వివిధ దేశాల మధ్య సురక్షితంగా, చౌకగా, శరవేగంగా మనీ ట్రాన్స్ ఫర్ చేయడానికి సీబీడీటీ మోడల్‌గా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. దాంతోపాటు ఇబ్బందులు పొంచి ఉన్నాయని తెలిపారు. క్యాపిటల్ రాకపోకల్లో అనిశ్చితికి దారి తీయవచ్చునన్నారు. సీబీడీసీ చలామణిలో సమస్యల పరిష్కారానికి సాంకేతిక, వ్యవస్థీకృత పరిష్కార మార్గాలు అవసరం అని చెప్పారు.

# కేటీఆర్ నివాసం దగ్గర ఉద్రిక్తత.. బీఆర్ఎస్ నేతల అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 27 **అక్షరం న్యూస్)**

హైదరాబాద్‌లోని ఓరియన్ విల్లాస్ దగ్గర ఎక్సైజ్ పోలీసులు ఓవరాక్షన్ చేశారు. రాజ్ పాకాల నివాసంలోకి బలవంతంగా వెళ్లేందుకు ప్రయత్నించారు. సెర్చ్ వారెంట్ లేకుండా లోనికి వెళ్లేందుకు యత్నించడంతో బీఆర్ఎస్ నేతలు అడ్డగించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు.



హైదరాబాద్‌లోని ఓరియన్ విల్లాస్ దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్దకు ఆదివారం మధ్యాహ్నం భారీగా చేరుకున్న పోలీసులు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసనలు తెలిపారు. సెర్చ్ వారెంట్ లేకుండా లోనికి వెళ్లేందుకు పోలీసులు యత్నించడంతో వారిని అడ్డగించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు.

రాజ్ పాకాల నివాసంలోకి వెళ్లకుండా అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్‌తో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారు. ఎమ్మెల్యేలను నెట్టుకుంటూ లోనికి వెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలతో వాగ్వాదానికి దిగారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కేపీ వివేకానంద, బాల్క సుమన్, రాజుసాగర్, రాకేశ్, ఆశిష్ యాదవ్ సహా 15 మంది అరెస్టు చేశారు.

## మంగళవారం చనిపోతున్నారని ప్రజల వనవాసం

➤ మొదటి పేజీ తరువాయి

రోజే చనిపోవడంతో కాలనీవాసు లు తెలిసిన పండితుల సలహా తీసుకున్నారు. వార్డుకు కీడు సోకిందని వార్డు ప్రజలంతా ఇంటికి తాళం వేసి ఒక రోజు వన వాసానికి వెళ్లి అక్కడే భోజనాలు చేసి రావాలని చెప్పారు. దీంతో వార్డు ప్రజ లు ఆదివారం వన వాసానికి వెళ్లారు. 20వ వార్డు జమ్మిగడ్డలో సు మారు 1000కుటుంబాలు ఉండగా, అందులో 350 కుటుంబాలకు పైగా సభ్యులు ఉదయం 10.30గంటలకు ఇళ్లకు తాళం వేసి సూర్యాపేట శివారులోని దురాజ్‌పల్లి గుట్టకు వన వాసానికి వెళ్లారు. అక్కడే వంటలు చేసుకుని భుజించి సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి వచ్చారు. ఈ ఘటనపై వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా మంగళవారం రోజు ఒకరు మృతి చెందుతున్నారని, పదేళ్ల క్రితం నెల రోజుల వ్యవధిలో 15 మందికి పైగా వివి ధ వారాల్లో చనిపోయారన్నారు. ఆనాడు వన వాసానికి వెళితే మరణాలు ఆగాయని, ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా కలిసికట్టుగా ఇప్పుడు కూడా వన వాసానికి వెళ్లామన్నారు. వార్డు ప్రజలు వన వాసానికి వెళ్లడంతో ఆదివారం వార్డులోని పలు వీధులు నిర్మానుష్యంగా మారాయి.

# యూజర్‌చార్జీల్లో చేతివాటం!

- **యూజర్‌చార్జీల్లో చేతివాటం!**
- **వసూలు చేసిన సొమ్ము సిబ్బంది జేబులోకి?**
- **చెత్తపై యూజర్‌చార్జీలను రద్దుచేసిన కూటమి ప్రభుత్వం**
- **అప్పటికే వసూలుచేసిన మొత్తాన్ని జీవీఎంసీకి జమచేయని కార్యదర్శులు**
- **హెూటళ్లు, ఆస్పత్రుల నుంచి కొనసాగుతున్న అనధికారిక వసూళ్లు**

(విశాఖపట్నం, అక్టోబర్ 27 **అక్షరం న్యూస్)**

నగర వాసుల నుంచి చెత్త సేకరణకు వైసీపీ ప్రభుత్వ హయాంలో వసూలు చేసిన యూజర్‌చార్జీల్లో కొంతమంది వార్డు సచివాలయం కార్యదర్శులు చేతివాటం ప్రదర్శించారు. సాధారణ ఎన్నికలకు ముందు ప్రజలు, వ్యాపారుల నుంచి వసూలుచేసిన ఈ సొమ్మును జీవీఎంసీకి జమ చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూజర్‌చార్జీలను పూర్తిగా రద్దుచేసింది. అయినప్పటికీ అనధికారికంగా దుకాణాలు, హెూటళ్ల నుంచి వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.జీవీఎంసీ పరిధిలో రెసిడెన్షియల్ కేటగిరీలో 5,87,910 అసెస్‌మెంట్లు, కమర్షియల్ కేటగిరీలో 25,722 అసెస్‌మెంట్లు ఉన్నట్టు ప్రజారోగ్యవిభాగం అధికారులు గుర్తించారు. ఘనవ్యర్థాల నిర్వహణ చట్టం-2016 ప్రకారం చెత్తసేకరణ, తరలింపు శాస్త్రీయంగా నిర్వహించేందుకు ప్రజల నుంచి యూజర్‌చార్జీలను వసూలు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని స్థానిక సంస్థలకు వెసులుబాటు కల్పించింది. దీని ఆధారంగా జీవీఎంసీ అధికారులు నివాస భవనాలను నెలకు రూ.120 చొప్పున, మురికివాడల్లో రూ.60 చొప్పున, కమర్షియల్ కేటగిరీ అయితే నెలకు కనిష్టంగా రూ.200 నుంచి గరిష్టంగా రూ.15వేల వరకూ యూజర్ చార్జీలను వసూలు చేసేలా వైసీపీ ప్రభుత్వ హయాంలో జీవీఎంసీ పాలకవర్గం తీర్మానం చేసింది. దీనివల్ల జీవీఎంసీకి ప్రతి నెలా రూ.7.77 కోట్లు సమకూరుతుందని అంచనా చేశారు. యూజర్ చార్జీల వసూలు బాధ్యతలను ఆయా వార్డు సచివాలయాల్లోని ఎన్విరాన్‌మెంట్ అండ్ శానిటేషన్ సెక్రటరీలకు అప్పగించింది. వీరంతా జీవీఎంసీ రూపొందించిన మొబైల్‌యాప్ ద్వారా చార్జీలను సేకరించి జీవీఎంసీ ఖాతాకు జమచేయాల్సి ఉంటుంది. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో సాధారణ ఎన్నికలు జరిగే అవకాశముందనే ప్రచారంతో ప్రజల్లో వ్యతిరేకతను తగ్గించుకునేందుకు వైసీపీ ప్రభుత్వం వార్డు సచివాలయ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గించింది. యూజర్ చార్జీలకు సంబంధించి అప్పటివరకూ జరిగిన వారంతపు సమీక్షలను అధికారులు పక్కనపెట్టేశారు. అయినప్పటికీ కొన్నివార్డు సచివాయాలకు కొందరు స్వచ్ఛదంగా వచ్చి డబ్బు చెల్లించేవారు.

జీవీఎంసీ పరిధిలోని 578 వార్డు సచివాలయాల పరిధిలో ఇలా నవంబరు, డిసెంబరు నెలల్లో సుమారు రూ.ఐదు కోట్ల వరకూ వసూలైనట్టు అధికారులు అంచనావేస్తున్నారు. అయితే జీవీఎంసీ ఖాతాకు మాత్రం కేవలం రూ.రెండు కోట్లు మాత్రమే జమవగా, మిగిలిన మొత్తాన్ని కొంతమంది కార్యదర్శులు తమవద్దనే ఉంచారని అనుమానిస్తున్నారు. ఇటీవల పెందుర్తి(జోన్-8)లో ఎంతవరకు యూజర్ చార్జీలు జీవీఎంసీకి జమచేశారనేదానిపై కార్యదర్శుల చేతిలోని యాప్‌లను పరిశీలించగా సుమారు రూ.25 లక్షలు యాప్‌లోనే ఉన్నట్టు గుర్తించడం పరిస్థితికి అద్దంపడుతోంది.

కాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యూజర్ చార్జీలను రద్దుచేసింది. అయితే వార్డుసచివాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది కార్యదర్శులు, ప్రజారోగ్యం విభాగం సిబ్బంది ఇప్పటికీ హెూటళ్లు, లాడ్జిలు, పార్లర్ల నుంచి అనధికారికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యాపారులు కూడా చెత్తను తరలించేందుకు వీలుగా జీవీఎంసీ సిబ్బందికి డబ్బు ఇచ్చేందుకు వెనుకాడడం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. నివాసాలకు యూజర్‌చార్జీలు రద్దుచేయడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని, వ్యాపారసంస్థల నుంచి వసూలును కొనసాగించి ఉంటే జీవీఎంసీకి ఆర్థిక భారం తగ్గేదని భావిస్తున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు ఆలోచించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# విషాదం.. కృష్ణా నదిలో నీట మునిగి ఇద్దరు యువకులు

అమరావతి, అక్టోబర్ 27 **అక్షరం న్యూస్)**



కృష్ణానదిలో ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు నీట మునిగి మృతి చెందారు. తాడేపల్లి మండలం సీతానగరం పుష్కరఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. విజయవాడ అరుణోదయనగర్‌కు చెందిన హేమంత్ కుమార్, దుర్గాప్రసాద్ అనే ఇద్దరు నది లోతు తెలియక స్నానానికి నీటిలో దిగారు. దీంతో వారికి ఈత రాక నీట మునిగి మృతి చెందారని పోలీసులు,స్థానికులు వెల్లడించారు. ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. యువకుల మృతదేహాలను మంగళగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు( %ూశీశ్రీఱఎవ%) వివరించారు.

# చిత్రోదయం



## ఆ పోస్ట్ కూడా తీసేసిన చైతూ.. సమంత చివరి జ్ఞాపకం

అక్కినేని నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలెక్కనున్న విషయం తెలిసిందే. ఇటీవల వీరి నిశ్చితార్థం వేడుకగా జరిగింది. పెళ్లి పనులు కూడా మొదలయ్యాయి. పసుపు దంచుతున్న ఫొటోలను శోభితా తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేశారు. 'గోధుమరాయి పసుపు దంచడంతో పనులు ప్రారంభమయ్యాయి' అని క్యాప్షన్ పెట్టారు. ఎరుపు రంగు పట్టు చీరలో శోభిత సంప్రదాయబద్ధంగా మెరిసిపోతూ కనిపించారు. సమంతతో విడాకుల అనంతరం చైతూ.. అన్ని మెమోరీస్‌ని చెరిపేశాడు. ఇరువురు కూడా తమ సోషల్ మీడియా అకౌంట్ల నుండి ఇద్దరు కలిసి ఉన్న ఫొటోస్ డిలీట్ చేశారు. కానీ.. డైవర్స్‌కి సంబంధించిన పోస్ట్‌తో పాటు మజిలీ సినిమా పోస్టర్, సామ్‌తో కలిసి రేస్ ట్రాక్‌పై తీసిన ఫొటో అలానే ఉన్నాయి. సామ్‌తో కలిసి రేస్ ట్రాక్‌పై తీసిన ఫొటో పోస్టుకి 'బ్యాక్ త్రో మిసెస్ అండ్ ది గర్ల్‌ఫ్రెండ్' అని క్యాప్షన్ పెట్టాడు చైతన్య. అయితే తాజాగా ఆ ఫొటోస్‌ని చైతూ రిమూవ్ చేసినట్లు తెలుస్తుంది. మరోవైపు శోభితా ధూళిపాళ్ల పసుపు దంచిన ఫొటోలు వైరల్‌గా మారా యి. పెళ్లి ఎక్కడ, ఎప్పుడో అనేది ఇంకా వెల్లడించలేదు. ఈ ఫొటోలు చూసిన అభిమానులు అదే ప్రశ్న అడుగుతున్నారు. ఆగస్ట్ 8న నిశితార్థ వేడుక చేసి అందరికీ షాక్ ఇచ్చారు. తమ కుటుంబంలోకి శోభితని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్టు నాగార్జున ప్రకటించారు. శోభిత ఇంట్లో పెళ్లి పనులు మొదలైనట్లు తెలుస్తుంది కానీ.. అక్కినేని కుటుంబం నుంచి పెళ్లికి సంబంధించిన ఎలాంటి వార్తా బయటకు రాలేదు. ఈ నెలలోనే పెళ్లి జరగబోతోందని, పెళ్లి వేడుక నిరాడంబరంగా ఉంటుందని సమీప బంధువులు, సన్నిహితులు మాత్రమే హాజరవుతారని తెలుస్తోంది



## ఫౌజా.. సినిమాకి సరిహద్దులు లేవని నిరూపించిన మరో సినిమా



అజిత్ దాల్మియా నిర్మాణంలో ప్రమోద్ కుమార్ తెరకెక్కించిన 'ఫౌజా' చిత్రానికి మూడు జాతీయ అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే. కార్తీక్ దమ్ము, ఐశ్వర్యా సింగ్, పవన్ మల్హోత్ర ప్రధాన పాత్రల్లో రాహి ప్రొడక్షన్స్ అండ్, పీకే ప్రొడక్షన్ సమర్పణలో వచ్చిన 'ఫౌజా' హిందీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రాన్ని తీసుకు రాబోతోన్నారు. ఈ మూవీని హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు కార్తీక్ దమ్ము, హీరో విజయ్ ధరన్ దాట్ల, ఏపీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ దమ్ము మురళీ మోహన్, హర్యాన ప్రిన్సిపల్ సెక్రటరీ డా. డి. సురేష్, శ్రీమతి కాంతి డి. సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో కార్తీక్ దమ్ము మాట్లాడుతూ.. 'నేను హైద్రాబాద్‌లో పుట్టాను. మళ్లీ ఇలా నా సినిమా కోసం ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. సినిమాకి భాషా సరిహద్దులు ఉండవు. మరీ ముఖ్యంగా ఇలాంటి చిత్రానికి భాషతో సంబంధం ఉండదు. త్వరలోనే తెలుగు, తమిళ భాషల్లోకి ఈ చిత్రం రానుంది. అందరూ మా సినిమాను చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు. విజయ్ ధరన్ దాట్ల మాట్లాడుతూ "ఫౌజా' ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ మూవీ. ఈ సినిమాకు మూడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. త్వరలోనే దీన్ని తెలుగులో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక్, అజిత్ దాల్మియా, ప్రమోద్ కుమార్ సహా ఎంటైర్ టీమ్‌కు కంగ్రాట్స్" అన్నారు.

చిత్ర నిర్మాత అజిత్ దాల్మియా మాట్లాడుతూ.. 'మా ఫౌజా చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని, ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ఇక దర్శకుడు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. 'డబ్బులు ఎన్ని ఉన్నా కూడా బ్రాండెండ్ బట్టలని కొనగలం.. కానీ ఇండియన్ ఆర్మీ యూనిఫాంని మాత్రం కొనలేం.. దాన్ని కష్టంతో, ఇష్టంతో సాధించుకోవాలి.. దేశ భక్తి ఉంటేనే అది మన సొంతం అవుతుంది. దేశం అంటే ప్రేమ, భక్తి ఉన్న ప్రతీ ఒక్కరికి ఫౌజా నచ్చుతుంది. త్వరలోనే మా ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది' అని అన్నారు.

## స్పీడ్ పెంచిన వెంకీ మామ.. సంక్రాంతికి డౌటే లేదు !

విక్టరీ వెంకటేష్ , బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రెస్టీజియస్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ట్రిక్బా క్‌బస్టర్‌లను కంప్లీట్ చేయడానికి అంతా సిద్ధమైంది. ఎస్వీసీ ప్రొడక్షన్ నెం. 58గా తెరకేతున్న ఈ సినిమా సంక్రాంతి రేసులో ఉంది. అయితే ఈ సినిమాకి సంబంధించిన ఓ లేటెస్ట్ అప్డేట్ ఫ్యాన్స్‌ని తబ్బిఉబ్బిపోయేలా చేస్తోంది. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే..

ఈ సినిమా సంక్రాంతి రేసులో ఉన్నట్లు వార్తలు వినిపించిన.. సినిమా టైటిల్ ఖరారు కాకపోవడంతో పలువురు సంక్రాంతి రిలీజ్ పై అనుమానాలు వ్యక్తం చేశారు. తాజాగా ఈ వార్తలకు చెక్ పెట్టింది నిర్మాణ సంస్థ. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపు 90% పూర్తయిందని తెలిపింది. తాజాగా టీమ్ డబ్బింగ్ కార్యక్రమాలను ప్రారంభించింది. డబ్బింగ్ స్టూడియో నుంచి రిలీజ్ చేసిన డిలైట్ ఫుల్ వీడియో వేడుక వాతావరణాన్ని చూపిస్తోంది, వెంకటేష్‌ని అతని భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్, కుటుంబంతో పాటు అందరూ ఉత్సాహంగా కనిపించారు. వెంకటేష్ చరిష్మా, రావిపూడి హ్యూమర్‌తో ఈ మూవీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసే ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ గ్రిప్పింగ్ ట్రయాంగిల్ క్రైమ్ డ్రామాలో వెంకటేష్ ఎక్స్‌గర్ల్ ఫ్రెండ్‌గా మీనాక్షి చౌదరి కనిపించనుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.



## ఐశ్వర్య, ఆరాధ్య ఒకే.. అభిషేక్ ఎక్కడ?

ఈ మధ్య కాలంలో బాలీవుడ్ క్వీన్ ఐశ్వర్య రాయ్ తరచుగా వార్తల్లో నిలుస్తున్నారు. ఐశ్వర్యతో పాటు తన కూతురు ఆరాధ్య కూడా న్యూస్ లో కనిపిస్తోంది. అయితే.. ఐశ్వర్య తన భర్త అభిషేక్ బచ్చన్ తో విడాకులు తీసుకోనుంది అనే రూమర్స్ వీరు ఎక్కడికెళ్లినా వార్తల్లోకి ఎక్కేలా చేస్తోంది. తాజాగా ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి ఒక ఈవెంట్‌కి అటెండ్ అయ్యారు. కానీ.. అభిషేక్ మిస్ అయ్యాడు. దీంతో నెటిజన్స్ రకరకాలుగా రియాక్ట్ అవుతున్నారు. తాజాగా ఐశ్వర్య రాయ్ తన కజిన్ బర్త్ డేకి కూతురు ఆరాధ్యతో కలిసి వెళ్ళింది. అక్కడ తన ఫ్యామిలీతో కలిసి దిగిన ఫోటో వైరల్ అవుతోంది. ఈ ఫొటోలో తన తల్లి బృందా రాయ్, ఇతర సభ్యుల సింపుల్ లివింగ్ చూసి నెటిజన్లు షాక్ అవుతూ.. కాంప్లిమెంట్ చేస్తున్నారు. మరోవైపు అభిషేక్ ఈ ఈవెంట్ కి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే హౌస్ ఫుల్ 5 సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని అభిషేక్ లండన్ నుండి తిరిగి వచ్చిన ఇంకా రెస్ట్ మోడ్ లోనే ఉండొచ్చని వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు ప్రతిదీ విడాకులకు కనెక్ట్ చేయాల్సిన అవసరం లేదంటూ మరికొందరు మండిపడుతున్నారు.

# క్రీడోదయం

## సీన్ రివర్సు సిరీస్ గల్లంతు.. రెండో టెస్టులోనూ ఓటమి

**12 ఏళ్లు.. 18 వరుస టెస్టు సిరీస్ విజయాలు. ఇదీ సొంత గడ్డపై టీమిండియా ట్రాక్ రికార్డు. 2012 నుంచి ఎంతటి ప్రత్యర్థి వచ్చినా మైదానాల్లో మనోళ్ల ఆటకు బెంబేలెత్తి 'పోయారు'. కానీ మన ఆధిపత్యానికి చెక్‌పెడుతూ ఈసారి న్యూజిలాండ్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఇటీవలే శ్రీలంక చేతిలో వైట్‌వాష్, కెప్టెన్ రాజీనామా.. సీనియర్ బ్యాటర్ కేన్ గాయపడడంతో పాటు లాథమ్, సౌథీలకు తప్ప పెద్దగా ఎవరికీ టెస్టు అనుభవమే లేదు. అసలిక్కడ వారు టెస్టు గెలిచే 36 ఏళ్లయ్యింది. ఇన్ని సమస్యలను అధిగమిస్తూ కివీస్ జట్టు సమష్టి ఆటతీరుతో భారత్‌పై విరుచుకుపడింది. స్పిన్నర్ శాంట్నర్ 13 వికెట్లతో భారత పతనాన్ని శాసించిన వేళ.. రెండో టెస్టులో అద్భుత విజయాన్ని దక్కించుకున్న కివీస్ మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీసను దక్కించుకుంది.**



స్వదేశంలో భారత క్రికెట్ జట్టు తిరుగులేని ఆధిపత్యానికి గండి పడింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో 18 సిరీసల విజయానికి న్యూజిలాండ్ ఫుల్‌స్టాప్ పెట్టింది. మూడు రోజుల్లోనే ముగిసిన రెండో టెస్టులో కివీస్ 113 పరుగులతో ఘనవిజయం సాధించింది. ఇప్పటికే తొలి టెస్టును గెలిచిన ఈ జట్టు మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ దక్కించుకుంది. భారత్‌లో టెస్టు సిరీస్ గెలవడం కివీసకిదే తొలిసారి. కాగా, 2012-13లో ఇంగ్లండ్ చేతిలో చివరిసారి భారత్ ధోనీ కెప్టెన్సీలో ఇక్కడ సిరీస్ కోల్పోయింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, స్పిన్నర్ శాంట్నర్ మొత్తంగా 13 వికెట్లతో భారత్‌కు ఓటమి రుచి చూపించాడు. 359 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ 245 రన్స్‌కు ఆలౌటైంది. ఓపెనర్ జైస్వాల్ (77), జడేజా (42) మాత్రమే రాణించారు. శాంట్నర్ 6, ఎజాజ్ 2 వికెట్లు తీశారు. అంతకుముందు శనివారం మూడోరోజు కివీస్ రెండో ఇన్నింగ్స్ గంటలోనే ముగిసింది. జడేజా (3/72) టెయిలెండర్ల పనిబట్టడంతో కివీస్ 255 రన్స్‌కు ఆలౌటైంది. ఫిలిప్స్ (48 నాటౌట్), బ్లండెల్ (41) ఆకట్టుకున్నారు. సుందర్‌కు 4, అశ్విన్‌కు 2 వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో కివీస్ 259, భారత్ 156 రన్స్ చేశాయి. ఆఖరి టెస్టు వచ్చేనెల 1 నుంచి ముంబైలో జరుగుతుంది.

ఆరంభం బాగున్నా..: భారీ ఛేదనను భారత్ దూకుడుగా ఆరంభించింది. తొలి ఓవర్‌లోనే జైస్వాల్ 6,4 బాదాడు. అటు శాంట్నర్ చేతిలో రోహిత్ (8) అవుటైనా.. గిల్ (23), జైస్వాల్ ఎదురుదాడికి దిగారు. వీరి పోటాపోటీ బౌండరీలతో లంచ్ సెషన్ ముగిసేసరికి జట్టు 12 ఓవర్లలోనే 81/1 స్కోరు సాధించింది. కానీ సజావుగా సాగుతున్న ఇన్నింగ్స్‌కు శాంట్నర్ చెక్ పెడుతూ గిల్ వికెట్ తీయడంతో రెండో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అంతే.. ఇక్కడి నుంచి భారత్ వికెట్ల పతనం సాగింది. జైస్వాల్ అవుటయ్యే దాకా ఓవర్‌కు ఆరు పరుగుల రన్‌రేట్‌తో సాగిన ఛేదన ఆ తర్వాత పూర్తిగా నెమ్మదించింది. రెండో సెషన్‌లోనే ఆరు కీలక వికెట్లు కోల్పోయి జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆఖర్లో జడేజా, అశ్విన్ (18) పోరాటం కివీస్ బౌలర్లను పరీక్షించింది. అటు భారత్ విజయంపై ఆశలు రేపినా ఫలితం లేకపోయింది. మరోసారి శాంట్నర్ కివీస్‌కు ఆపద్బాంధవుడి పాత్ర పోషిస్తూ అశ్విన్‌ను అవుట్ చేశాడు. ఈ సమయంలో జడ్డూ భారీ షాట్లతో అలరించాడు. అయితే స్పిన్నర్ ఎజాజ్.. ఆకాశ్ (1), జడ్డూ వికెట్లను తీయడంతో కివీస్ విజయం అందుకుంది.

### స్కోరుబోర్డు...

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్: 259బీ భారత్ తొలి ఇన్నింగ్స్: 156

న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్: లాథమ్ (ఎల్బీ) సుందర్ 86బీ కాన్వే (ఎల్బీ) సుందర్ 17బీ యంగ్ (ఎల్బీ) అశ్విన్ 23బీ రచిన్ (బి) సుందర్ 9బీ మిచెల్ (సి) జైస్వాల్ (బి) సుందర్ 18బీ బ్లండెల్ (బి) జడేజా 41బీ ఫిలిప్స్ (నాటౌట్) 48బీ శాంట్నర్ (సి) బుమ్రా (బి) జడేజా 4బీ సౌథీ (సి) రోహిత్ (బి) అశ్విన్ 0బీ ఎజాజ్ (సి) సుందర్ (బి) జడేజా 1బీ ఓరోర్క్ (రనౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 69.4 ఓవర్లలో 255 ఆలౌట్. వికెట్ల పతనం: 1-36, 2-78, 3-89, 4-123, 5-183, 6-231, 7-237, 8-238, 9-241, 10-255. బౌలింగ్: అశ్విన్ 25-2-97-2బీ సుందర్ 19-0-56-4బీ జడేజా 19.4-3-72-3బీ బుమ్రా 6-1-25-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) మిచెల్ (బి) శాంట్నర్ 77బీ రోహిత్ (సి) యంగ్ (బి) శాంట్నర్ 8బీ గిల్ (సి) మిచెల్ (బి) శాంట్నర్ 23బీ కోహ్లీ (ఎల్బీ) శాంట్నర్ 17బీ పంత్ (రనౌట్) 0బీ సుందర్ (సి) యంగ్ (బి) ఫిలిప్స్ 21బీ సర్ఫరాజ్ (బి) శాంట్నర్ 9బీ జడేజా (సి) సౌథీ (బి) ఎజాజ్ 42బీ అశ్విన్ (సి) మిచెల్ (బి) శాంట్నర్ 18బీ ఆకాశ్ (సి) రచిన్ (బి) ఎజాజ్ 1బీ బుమ్రా (నాటౌట్) 10బీ ఎక్స్‌ట్రాలు: 19బీ మొత్తం: 60.2 ఓవర్లలో 245 ఆలౌట్. వికెట్ల పతనం: 1-34, 2-96, 3-127, 4-127, 5-147, 6-165, 7-167, 8-206, 9-229, 10-245. బౌలింగ్: సౌథీ 2-0-15-0బీ ఓరోర్క్ 1-0-5-0బీ శాంట్నర్ 29-2-104-6బీ ఎజాజ్ 12.2-0-43-2బీ ఫిలిప్స్ 16-0-60-1.

### 'పోస్ట్‌మార్టం అవసరం లేదు'

మా ఆటతీరును పోస్ట్‌మార్టం చేయాలనుకోవడం లేదు. ఇదే బ్యాటర్లు గతంలో సిరీస్ విజయాలు అందించిన విషయం గుర్తుంచుకోవాలి. అయితే, 20 వికెట్లు సాధించినా బ్యాటర్లు కూడా పరుగులు చేయాల్సి ఉంది. కానీ అదే జరగలేదు. ఫలితం అనుభవించాం. ఇది సమష్టి వైఫల్యం. - రోహిత్ శర్మ

సొంతగడ్డపై ఓ క్యాలెండర్ ఏడాదిలో ఎక్కువ టెస్టు పరుగులు (1084), సిక్సర్లు (33) బాదిన భారత బ్యాటర్‌గా జైస్వాల్. గుండప్ప విశ్వనాథ్ (1979లో 1047)ను అధిగమించాడు.

టెస్టులో రెండుసార్లు విరాట్ కోహ్లీని అవుట్ చేసిన తొలి లెఫ్టామ్ స్పిన్నర్‌గా శాంట్నర్.

స్వదేశంలో ఎక్కువ టెస్టు ఓటములు (4) పొందిన రెండో కెప్టెన్‌గా కపిల్, అజరుద్దీన్‌తో సమంగా నిలిచిన రోహిత్. మన్సూర్ అలీఖాన్ (9) టాప్‌లో ఉన్నాడు. జట్టు కోహ్లీ కెప్టెన్సీలో రెండుసార్లు ఓడగా.. ధోనీ సారథ్యంలో మూడుసార్లు ఓడింది.

### డబ్ల్యూటీసీ ఫైనల్ కష్టమే..

కివీస్ చేతిలో రెండు టెస్టుల ఓటమితో భారత జట్టు వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) ఫైనల్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రస్తుతానికి 62.82 విజయాల శాతంతో జట్టు టాప్‌లోనే ఉన్నా ఫైనల్‌కు చేరాలంటే మాత్రం మిగిలిన ఆరు టెస్టుల్లో ఐదు గెలిచి, ఒకటి డ్రా చేసుకోవాలి. అంటే.. ఆఖరి టెస్టులో కివీసపైనే కాకుండా ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టెస్టుల్లో నాలుగైనా గెలిస్తే నేరుగా తుది పోరుకు అర్హత సాధిస్తుంది. కానీ అదంత సులువు కాదు, కాబట్టి కనీసం రెండైనా గెలిచి నాలుగు డ్రా చేసుకున్నా, మిగతా జట్ల ఫలితాలపై ఆధారపడవచ్చు. అటు ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (55.56) జట్లు భారత్‌కు సవాల్ విసురుతున్నాయి.

# చొప్పదండి లోని పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మత్తు లకి 2 లక్షలు



చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులకు రెండు లక్షలతో పనులు చేపట్టెందుకు శనివారం రోజు జరిగిన మునిపాలిటీ పాలక వర్గ సమావేశం నిర్ణయించారు. చొప్పదండి పట్టణం లోని తహసీల్దార్ ఆఫీస్ ముందర, ఎన్టీఆర్ చౌరస్తా లో గల పబ్లిక్ టాయిలెట్స్ లలో టాయిలెట్స్ సీట్స్, టైల్స్, లైట్స్, తలుపులు, ట్యాప్స్, రూప్ సానిటరీ ఇన్ సినరేటర్ ఇతర మేజర్, మైనర్ మరమ్మత్తు లకు 2 లక్షలు తో మరమ్మత్తు పనులు చేపట్టుటకు నిర్ణయించారు.

## చొప్పదండి మునిసిపల్ లో 36 లక్షలతో 4 స్వచ్ఛ ఆటోల కొనుగోలు కు నిర్ణయం






చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మునిపాలిటీ లో పారిశుద్ద నిర్వహణ కు ,ఇంటింటికి చెత్త సేకరణ కు 36 లక్షలతో నాలుగు స్వచ్ఛ ఆటోల కొనుగోలు కు నిర్ణయం తీసుకున్నారు. శనివారం చొప్పదండి మునిసిపల్ కార్యాలయం లో జరిగిన చొప్పదండి మున్సిపాలిటీ పాలక వర్గ సర్వ సభ్య సమావేశం లో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈయొక్క కొత్త ఆటోలతో చొప్పదండి పట్టణం లో చెత్త సేకరణ మరింత సులువు అవుతుంది. ముఖ్యం గా చెత్త ట్రాక్టర్ లు వెళ్లలేని చిన్న చిన్న వీదుల్లో, గల్లీల్లో చెత్త ను సేకరించేందుకు సులువు అవుతుంది.

## చొప్పదండి మున్సిపల్ సర్వ సభ్య సమావేశం




చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పాలకవర్గ సర్వ సభ్య సమావేశం శనివారం రోజున చొప్పదండి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈయొక్క సమావేశం లో పలు అభివృద్ధి పనులను చేపట్టాలని, అదేవిదంగా పలు పనుల మరమ్మతు పనులు చేపట్టాలని నిర్ణయించారు. 36 లక్షలతో 4 స్వచ్ఛ ఆటోలు కొనుగోలుకు, 2 లక్షలతో రెండు పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతుకు, పట్టణ శివారులో 13 లక్షలతో డంపింగ్ యార్డ్ నిర్వహణ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నారు. ఈయొక్క సమావేశం లో మున్సిపల్ కౌన్సిలర్ లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## 13 లక్షలతో చొప్పదండి మున్సిపల్ డంపింగ్ యార్డ్ నిర్వహణ



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 27( అక్షరం న్యూస్ )

చొప్పదండి మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను తీసుకువెళ్లి పట్టణము సమీపంలోని డంపింగ్ యార్డ్ ఏర్పాటు, నిర్వహణ కొరకు 13 లక్షలు కేటాయించాలని తీర్మానించారు. శనివారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయం లో జరిగిన చొప్పదండి మున్సిపాలిటీ పాలకవర్గ సర్వ సభ్య సమావేశం లో ఏ మేరకు నిర్ణయం తీసుకున్నారు. డంపింగ్ యార్డ్, బయో మైనింగ్, ఎఫ్. ఎస్. టీపీ ప్లాంట్ ల నిర్వహణ కొరకు 13 లక్షల అంచనా వ్యయం తో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే 35 కేవీ నాన్ డోమెస్టిక్ లోడ్ 63 కేవీఏ డీటీఆర్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. డంపింగ్ యార్డ్ యందు గల డీఆర్సీసీ షెడ్డుకు 5 లక్షల అంచనా వ్యయం తో మేష్ ఆరు ఫీట్ల ఎత్తు,అరవై ఫీట్ల వెడల్పుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయించారు.

# విషాదం.. కృష్ణా నదిలో నీట మునిగి ఇద్దరు యువకులు



అమరావతి, అక్టోబర్ 27(అక్షరం న్యూస్ )

కృష్ణానదిలో ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు నీట మునిగి మృతి చెందారు. తాడేపల్లి మండలం సీతానగరం పుష్కరఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. విజయవాడ అరుణోదయనగర్‌కు చెందిన హేమంత్ కుమార్, దుర్గాప్రసాద్ అనే ఇద్దరు నది లోతు తెలియక స్నానానికి నీటిలో దిగారు. దీంతో వారికి ఈత రాక నీట మునిగి మృతి చెందారని పోలీసులు,స్థానికులు వెల్లడించారు. ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. యువకుల మృతదేహాలను మంగళగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు( %ూశీశ్రీఱషవ%) వివరించారు.

## జగన్, షర్మిల కుటుంబ అంశాలతో చంద్రబాబుకు ఏం సంబంధం?

### టీడీపీ నేత పట్టాభి


అమరావతి : అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

ఏపీలో హాట్ టాపిక్‌గా నడుస్తున్న వైఎస్ జగన్(%ూ జీఖీఱ్త్రుఱఅ%), షర్మిల ( %ూష్త్రుఱతీఎఱశ్రీఱ% ) ఆస్తి తగాదాలతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏం సంబంధముందని టీడీపీ సీనియర్ నాయకుడు పట్టాభిరామ్ (%ఱూ శ్రీఖుఎవతీ ూఖుఎష్ట్రఱ%) అన్నారు. అన్న, చెల్లెల మధ్య ఆస్తుల పంపకం సమయంలో చంద్రబాబు అక్కడా ఉన్నారా? అంటూ వైసీపీ నాయకులు విజయసాయి రెడ్డి, కరుణాకర్ రెడ్డిని ప్రశ్నించారు. జగన్ ఫ్యామిలీలో డ్రామా నడుస్తోందని ఆరోపించారు. వైఎస్ జగన్ కోర్టుకు వెళ్లి తల్లిని, చెల్లిని బజారున కీడ్చి వారే రచ్చ చేసుకున్నారని విమర్శించారు. కుటుంబ గొడవ నుంచి దృష్టి మళ్లించడానికి చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారని , బాబుపై అడ్డగోలు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

తాడేపల్లి ఇంటికి ఊడిగం చేసే ముఠాగా సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఉన్నారని విమర్శించారు. చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## గిరిజన ప్రాంతాల్లో ఏనుగుల సంచారం

**తోటల్లో సంచరిస్తున్న ఏనుగులు**



భామిని, అక్టోబరు 27 అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

మండలంలోని తివ్వకొండకు ఆనుకుని ఉన్న మాసగూడ, జామిగూడ ప్రాంతాల్లో ఏనుగులు గత రెండు రోజులుగా సంచరిస్తున్నట్టు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దాలినాయు డు తెలిపారు. శుక్రవారం రాత్రి నాలుగు ఏనుగులు జామిగూడ ప్రాంతానికి చేరుకోగా ఆ రెండు గ్రామాల మధ్యలో తోటల్లోనే సంచరి స్తున్నాయన్నారు. దీనితో గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నా రు. వేరే ప్రాంతాలకు వెళ్లి రావడానికి భయపడుతున్నారు. గత ఐదు నెలల క్రితం ఘనసర, తాలాడ, కీసర ప్రాంతాల్లో తిష్టవేసిన ఏనుగు లు అక్కడ వర్షాల వల్ల పొలాలు బురదమయం కావడంతో కొండపై ప్రాంతంలో గుమ్మలక్ష్మీపురం, కురపాం ప్రాంతాల్లో సంచరించాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మళ్లీ తాలాడ, ఘనసర ప్రాంతాల్లో మరో 8 నెలలు సంచరిస్తాయని, పంటలు నాశనం చేస్తాయని గిరిజ నులు దిగులు చెందుతున్నారు. అయితే పోలీసులు, ఫారెస్ట్ అధికారు లు ఏనుగుల వల్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తున్నారు.

## అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి లోకేశ్

**అట్లాంటా:** అమెరికా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడుపుతున్నారు. ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతున్నారు. మరోవైపు తనను కలిసేందుకు వస్తున్న టీడీపీ కార్యకర్తలు, తెలుగు ఎన్నారైలను ఆయన ఆప్యాయంగా పలకరిస్తున్నారు. ఇదిలావుండగా అట్లాంటాలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించనున్నారు. దీపావళి పర్వదినం గురువారం (అక్టోబర్ 31) నాడు స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ అట్లాంటా, ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్‌తో పాటు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాకర్ల సురేష్ , యార్లగడ్డ వెంకటరావు పాల్గొననున్నారు. స్థానికంగా అందుబాటులో ఉండేవారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కాగా ఏపీ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు, దిగ్గజ సినీ నటుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి గర్వించే వ్యక్తి. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విలువలు పాటించడంతో పాటు నూతన సంస్కరణలకు నాంది పలికిన ఆయన విగ్రహాన్ని అట్లాంటాలో ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ ట్రస్ట్ అట్లాంటా, ఎన్టీఆర్ అభిమానులు నిర్ణయించి నిర్మించారు.

# వాళ్లూ.. వీళ్లూ కలిసి ఇసుక దోచేస్తున్నారు

**కీలకంగా ఓ టీడీపీ నేత రాత్రికి రాత్రే బెంగళూరుకు అక్రమ రవాణా**

**కోట్రమంగళం స్వర్ణముఖి నదిలో ఇసుకను తరలింపు**



రేణిగుంట, అక్టోబరు 27 (అక్షరం న్యూస్ )

లారీ ఇసుక రూ.1.3 లక్షలు. ఒక రాత్రికి 11 లారీలు వెళతాయి. తద్వారా రూ.14.3 లక్షలు సంపాదిస్తున్నారు. ఇంత భారీగా జరిగే ఇసుక అక్రమ రవాణాలో తెరముందు కనిపించేది వైసీపీ నేతలు. తెరవెనక సూత్రధారి ఓ టీడీపీ నాయకుడు.. ఆయనకు సహకరించే మరికొందరు.

రేణిగుంట మండలం కోట్రమంగళం పంచాయతీ నుంచి జీపాళెం పంచాయతీ వరకు సుమారు 11 కిలోమీటర్లు స్వర్ణముఖి నది ఉంది. వైసీపీ హయాంలో ఇక్కడ్నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగింది. కూటమి అధికారంలోకి రాగానే మండలంలోని ఓ టీడీపీ నేత కన్ను ఇసుకపై పడింది. ఇసుక అక్రమ రవాణాలో అనుభవమున్న వైసీపీ నేతలతో ఆయన జట్టుకట్టారు. స్వర్ణముఖి నదిలో, ఇనాం భూముల్లో ఇసుకను లోడి తండ్లం, కోట్రమంగళం, ఇతర గ్రామాల సమీపంలో ఉంచి.. ఒకేసారి 11 లారీల్లో పైన పట్ట కప్పి బెంగళూరుకు తరలిస్తున్నారు. మరోవైపు వైసీపీకి చెందిన ఓ నాయకుడు టీడీపీలో చేరానని చెబుతూ ఎవరికి ఇవ్వాల్సిన వాటాలు అందిస్తూ ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. ఎక్కడైనా ఇసుక లారీలను పట్టుకుంటే టీడీపీ నేత రంగంలోకి దిగి తమ వాళ్లదేనని, వదిలేయాలంటూ ఒత్తిడి తెస్తాడు. దీనికోసం పంచాయతీల స్థాయిలోనూ కొందరు నేతలను జట్టుగా పెట్టుకుని.. వారి చేతా ఒత్తిడి తెచ్చి విడిపించే పనులు చేపడతారు. ప్రైవేటు, ఇనాం భూముల్లోనూ ఇసుక కోసం 20 నుంచి 25 అడుగుల లోతుకు తవ్వేస్తున్నారు. ఇలా వాల్టా చట్టానికి తూట్లు పొడవడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ట్రాక్టర్ల నుంచీ దందా

ఇళ్లు కట్టుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ప్రవేశపెట్టింది. ట్రాక్టరు, ఎడ్లబండిలో తరలించే ఇసుకను అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని ప్రకటించింది. దీనిని దుర్వినియోగం చేస్తూ ఇసుక మాఫియా ఒక్కో ఇసుక ట్రాక్టర్ నుంచీ నగదు వసూలు చేస్తుంది. దీనికోసం స్వర్ణముఖి నదీ తీరప్రాంతంలో డేరాలు వేసుకుని ఉంటున్నారు. మరోవైపు ఎవరైనా ఇళ్లు కట్టుకునే వారు ఇసుక ఎక్కడ తీసుకోవాలో తెలియక విక్రయదారులను సంప్రదిస్తే, డీజిల్, కూలీ, ట్రాక్టర్, నాయకులకు మామూళ్లు.. అన్నీ ఇస్తేనే పంపుతామంటున్నారు. ఇసుక డిమాండ్‌ను సృష్టించి రోజుకో రేటు చెబుతున్నారు. వీటన్నింటిపై తహసీల్దారు శ్యామ్‌ప్రసాద్‌ను వివరణ కోరగా.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ విధి విధానాలు పూర్తిస్థాయిలో తమకు అందలేదన్నారు. కొద్దిరోజుల క్రితం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకోగా.. తాము ఇళ్లు నిర్మిస్తున్నామని చెబుతున్నారన్నారు.

## సిద్ధమైన కొత్త టీమ్

అమరావతి : అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలలు పూర్తి కావస్తుండగా జిల్లాలో కీలక శాఖల అధికారుల నియామకం పూర్తికావచ్చింది. ఇంకా కొద్దిశాఖల్లో ఇన్‌చార్జిలు కొనసాగు తున్నారు. ప్రభుత్వ ప్రా?ధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికార యంత్రాంగం కీలకం కాగా ప్రతి రెండు, మూడేళ్లకు ఒకసారి సాధారణంగా జిల్లాస్థాయి అధికారుల మార్పులు, చేర్పులు జరుగుతాయి. అందులో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినప్పుడు విధిగా జిల్లాస్థాయి అధికారుల బదిలీలు ఉంటాయి. జిల్లాలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సూచనలకు రాష్ట్ర స్థాయిలో మంత్రులు, ఉన్నతాధికారులు ప్రాధాన్యం ఇచ్చి వారి సిఫార్సులకు అనుగుణంగా నియామకాలు చేస్తుంటారు. కీలక అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టాలన్న లక్ష్యంతో ఇలా జరుగుతాయి. జిల్లాలో ఈసారి బదిలీలు దాదాపు ఒక కొలిక్కి రాగా పంచాయతీరాజ్ మినహా ఇతర శాఖల్లో జిల్లా ప్రజాప్రతినిధులకు సిఫార్సులకు ప్రాధాన్యం లభించింది. అలాగే ఇరిగేషన్, ఇతరత్రా కొన్నింటిలో నేరుగా రాష్ట్రస్థాయి నుంచి నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే పోస్టింగ్‌లలో ఎవరికి ప్రాధాన్యం ఇచ్చారన్న విషయాన్ని పక్కన పెడితే కీలక శాఖ అధికారుల నియామకాలు ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. సాధారణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే జిల్లాలో అత్యంత కీలకమైన కలెక్టర్, ఎస్పీల బదిలీలు జరిగి కొత్తవారు వస్తారు. అదే పరిస్థితి ఈసారి కూడా కొనసాగింది. జిల్లాకు కొత్త కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా జూన్‌లో రాగా, జూలై తొలిపక్షంలోనే ఎస్పీగా దామోదర్ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత కొద్దిగా ఆలస్యంగా అ?ధికారుల నియామకాలు చేపట్టారు. సెప్టెంబరు ఆఖరు నుంచి భారీగా నియామకాలు జరిగి ప్రస్తుతం ఒక కొలిక్కి వచ్చాయి.

### ఈ నెలలోనే అత్యధికం..

కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్తగా జిల్లాకు నియమితులైన అధికారులు ఈనెలలో పెద్దసంఖ్యలోనే చేరారు. రెవెన్యూ శాఖల్లో చూస్తే ఎన్నికల ముందు నుంచి ఉన్న జేసీ గోపాలకృష్ణ ఇక్కడే కొనసాగుతుండగా తర్వాత కీలకంగా ఉండే డీఆర్వో ఓబులేషు నియామకం జరిగింది. ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. మార్కాపురం సబ్ కలెక్టర్‌గా త్రివినా?థ్‌తోపాటు ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలుగా లక్ష్మీప్రసన్న కేశవర్ధన్‌రెడ్డిలు వచ్చారు. అలాగే పోలీసు శాఖ విషయానికి వస్తే అన్ని సబ్ డివిజన్లు, సర్కిళ్లకు కొత్త డీఎస్పీలు, సీఐలు వచ్చారు. లూప్‌లైన్‌లో ఉండే ఏఎస్పీ పోస్టుల్లోనూ కొత్తవారే చేరారు. పంచాయతీరాజ్‌లో కీలకమైన జడ్పీ సీఈవోగా చిరంజీవి, డిప్యూటీ సీఈవోగా బాలమ్మ, డ్వామా పీడీగా జోసఫ్‌కుమార్, డీపీవోగా గొట్టిపాటి వెంకటనాయుడులు బాధ్యతలు స్వీకరించారు. జలవనరుల శాఖలో సీఈగా శ్యాంప్రసాద్, ప్రాజెక్టుల ఎస్ఈగా అబ్దుల్ సలీం, ఎన్నెస్పీ ఎస్ఈగా వరలక్ష్మి చేరారు. విద్యుత్ శాఖ ఎస్ఈగా కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు ఈఈగా మాకినేని హరిబాబు, డీఎస్‌వోగా ఎస్.పద్మశ్రీ, గనుల శాఖ డీడీగా రాజశేఖర్, డీఈవోగా కిరణ్‌కుమార్, సర్వే ఏడీగా గౌస్‌బాషాలు బాధ్యతలు చేపట్టారు. ఎక్సైజ్ శాఖలో డీసీగా హేమంత్‌నాగరాజు, ఏసీగా కె.విజయ, ఈఎస్‌గా ఖాజామొహిద్దీన్‌లు చేరారు.

# కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి!

## రాష్ట్ర ప్రభుత్వ హామీలు అమలుకై ఉద్యమాలకు సిద్ధం కావాలి..... సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్ పిలుపు





**జ్యోతి నగర్ అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ రెండవ మహాసభలు ఆదివారం ఏ ఆర్ ఆర్ గార్డెన్, ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కే భూపాల్ ప్రపంచ, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఈరోజు అమెరికన్ సాంమ్రాజ్యవాదం ప్రోద్బలంతోనే ఉక్రెయిన్- రష్యా మధ్యన గత 975 రోజులుగా యుద్ధం జరుగుతుంది. అలాగే బెంజమెన్ నితన్యాహు నాయకత్వంలోని ఇజ్రాయిల్ పాలస్తీనాపై యుద్ధం ప్రకటించి లక్షలాదిమంది అమాయక ప్రజలు మహిళలు పిల్లలు బలి తీసుకోవడం జరుగుతుంది. ఈ యుద్ధాల ప్రభావంతో ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతుంది. అనేక ఆర్థిక సంక్షోభాలు, నిరుద్యోగం, పేద ప్రజలపై అధిక ధరల భారం పడుతుంది. ఈ యుద్ధాలను సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రపంచ శాంతిని నెలకొల్పాలని అన్నారు. దేశంలో గత పది సంవత్సరాలుగా బిజెపి నరేంద్ర మోడీ ప్రధానిగా రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి వ్యవసాయ సంక్షేపాన్ని తీసుకొచ్చింది. రైతాంగం పోరాటం చేసి తమ ప్రాణ త్యాగాలతో తిప్పి కొట్టడం జరిగింది. తాను వాగ్దానం చేసిన మద్దతు ధరను అమలు చేయడం లేదు. అలాగే కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కమ్యూనిస్టులను సామాజిక కార్యకర్తలను, పౌర హక్కుల నాయకులను అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తూ యూఏపిఏ వంటి నిరంకుశ చట్టాలను అమలు చేసి వారిని జైలలో కుక్కతున్నది. ఒకే దేశం-ఒకే ఎన్నిక పేరుతో దేశంలో జమిలి ఎన్నికలను తేవాలని ప్రయత్నిస్తున్నది. విభిన్న పరిస్థితుల్లో ఉన్న ప్రాంతాలు, రాష్ట్రాల పరిస్థితిలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఈ జమిలి ఎన్నికలు .మన దేశానికి ఏమాత్రం సరిపోవు జమ్లి ఎన్నికలు అనేవి నియంతృత్వానికి దారితీస్తుంది. ప్రజాస్వామ్యానికి, భారత రాజ్యాంగానికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది. ఒకే దేశం-ఒకే భాష పేరుతో హిందీని బలవంతంగా రుద్దు తున్నది. ఓకే దేశం ఓకే ఎన్నిక,ఒకే భాష అనే విధానాలను సిపిఎం పార్టీ నిర్ద్వందంగా వ్యతిరేకిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నప్పటికీ బస్సుల కొరత మూలంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచాలని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, భూ పోరాటాలలో గుడిసెలు నిర్మించుకున్న పేదలకు ఇళ్ల పట్టాలో ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. రైతులకు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి. రైతుబంధుని అమల్లోకి తేవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని భూపాల్ హెచ్చరించడం జరిగింది. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల పై సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టడం జరిగింది. మహాసభల ప్రారంభానికి ముందు ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ సభ్యులు కామ్రేడ్ గిట్ల లక్ష్మారెడ్డి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. అమరవీరుల ఆశయ సాధన కృషి చేయాలి. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి ప్రసంగించారు. ఈ మహాసభలో ఇటీవల మరణించిన సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా 11 ఏండ్లు పనిచేసిన కామ్రేడ్ బుద్ధ దేవ్ భట్టాచార్య కి, సిపిఎం కేరళ ఎల్.డి.ఎఫ్ కన్వీనర్ కామ్రేడ్ ఎమ్ ఎమ్ లారెన్స్, కేరళ సిపిఎం సీనియర్ లీడర్ మరియు సిఐటియు కేరళ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ ఏ ఆనందన్ మరియు తెలంగాణ సిపిఎం నాయకురాలు మరియు మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీ దేవమ్మ కి, ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో మరణించిన పది లక్షల మంది ప్రజలకి, పాలస్తినాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులో చనిపోయిన 45 వేల మంది పాలస్తీనా ప్రజలకు, మణిపూర్లో మొయిటీ- నాగా జాతుల ఘర్షణలో మరణించిన వారికి సింగరేణి గని బొగ్గు ఉత్పత్తిలో చనిపోయిన కార్మికులకు ఎన్టిపిసి నిర్మాణం మరియు విద్యుత్తు ఉత్పత్తిలో మరణించిన కార్మికులకు మహాసభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మౌనం పాటించడం జరిగింది సంతాప తీర్మానాలు సిపిఎం నాయకులు ఎన్ బిక్షపతి గారు ప్రవేశపెట్టారు. సమావేశానికి ముందు కామ్రేడ్ తుంగపిండి మల్లేష్ నాయకులను వేదికపైక ఆహ్వానించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథి కామ్రేడ్ భూపాల్ , వక్తలు వై యాకయ్య, ఈ మహేశ్వరి, వేల్పుల కుమార్ స్వామి సందేశం ఇచ్చారు. ఈ సమావేశంలో ఎన్టిపిసి రామగుండం ఏరియాలోని శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యులు కాదాసి మల్లేష్, కే రాజ్ కుమార్,వి నాగమణి, గీతాంజలి, పుష్ప, మహాలక్ష్మి, ముత్తు నూరి సంపత్, ఎం సాంబయ్య తదితరులతో పాటు సుమారు వందమంది పాల్గొన్నారు.అబివందనములతో,ఎం రామా చారి, కార్యదర్శి,సిపిఎం ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ.

## ఎమ్మెల్యేను చైర్మన్‌ను శాలువాలతో సన్మానించిన మీసేవ ఫెడరేషన్

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు మీసేవ సమస్యలను వివరించి నవంబర్ 4న హైదరాబాద్ లోని ఆర్.టీ.సి. కళాభవన్ లో జరిగే సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు ఈ కార్యక్రమములో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజ్ కుమార్ పెద్దపల్లి మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ నాగుల మల్లేశం బంక భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## మీసేవ ఫెడరేషన్ మహాసభకు ఆహ్వానం

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 26**

(అక్షరం న్యూస్) నవంబర్ 4న హైదరాబాదులో లోని ఆర్టీసీ కల భవన్లో జరిగే తెలంగాణ రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ మహాసభ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించిన మీసేవ ఫెడరేషన్ నాయకులు ఈ సందర్భంగా మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండార్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి మహాసభ కార్యక్రమానికి రావాలని కోరిన మీసేవ సభ్యులు కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ బండారి రాజ్ కుమార్ మిట్టపల్లి శ్రీనివాస్ నాగుల మల్లేష్ బంక భూమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## హలో మాదిగ చలో నల్లగొండ...



**సూర్యాపేట/నేరేడుచర్ల/అక్టోబర్27(అక్షరంన్యూస్):–**

నేరేడుచర్ల మండల ,పట్టణ ఎం ఆర్ పి యస్ అనుబంధ సంఘాల నాయకులు అందరికీ 29 వ తేదీన హలో మాదిగ చలో నల్లగొండ %బాజ% రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు అనంతరం తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినమాటను విమర్శించి. ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగల్ని నమ్మించి తీవ్రమైన అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఖరి నిరసనగా. ఈనెల 29న నలగొండ జిల్లా హెడ్ కోటర్ లోని జె యాస్ ఎమ్ గార్డెన్లో ఉదయం 11 గంటలకు ముఖ్య అతిథిగా అన్నా శ్రీమందకృష్ణ మాదిగ హాజరవుతారు. ధర్మ యుద్ధం మహాసభ సదస్సు కు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంద సంఘాలు మరియు విద్యార్థులు విద్యావంతులు మేధావులు కవులు కళాకారులు విజయవంతం చేయాలనియడవల్లి అరుణ్ మాదిగ పిలుపునిస్తున్న రు.

## జెన్కో పదవి విరమణ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



**జ్యోతి నగర్ అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

టి జెన్కో రామగుండం బి థర్మల్ కేంద్రం రక్షణ నిఘా, విజిలెన్స్ విభాగం కు చెందిన పదవీ విరమణ ఉద్యోగులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవ ఆత్మీయ సమ్మేళనాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా ఘనంగా జరిగింది. ఆదివారం ఎన్ టి పి సి రామగుండం టివి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి విద్యుత్ సంస్థ ఏపీ ఎస్ ఈ బి, ప్రస్తుత జెన్కో ట్రాన్స్కో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కొనసాగిన రామగుండం, కొత్తగూడెం, విజయవాడ , ముద్దనూరు ,నెల్లూరు తోపాటు పలు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో పనిచేసిన రక్షణ విజిలెన్స్ నిఘా విభాగానికి చెందిన సుమారు 150 మంది పదవి విరమణ ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు , 1972నుండి రక్షణ విభాగంలో చేరిన సిబ్బంది అంతా పదవి విరమణ ఉంది ప్రస్తుతం 70 సంవత్సరాల వయసు పై పడిన వీరంతా ఒకే చోట చేరుకొని ఆత్మీయతతో పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటపాటలతో కొనసాగుతారు, ప్రతి సంవత్సరం ఒకచోట ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుంటూ ఆనందాలను పంచుకుంటామని అన్నారు స్థానిక నిర్వాహకులు జక్కం మారుతి మహమ్మద్ సలీం జాయిన్ లావుద్దీన్ లు అన్నారు ఈ ఆత్మీయ సమ్మేలానికి హాజరైన ప్రతి ఒక్కరినీ శాలువాతో సన్మానించి మేమంటూ అందజేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు జక్కం మారుతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహిస్తూ సుఖ సంతోషాలతో కొనసాగాలని కోరారు 11వ ఆత్మీయ సమ్మేళనాన్ని 2025 లో విజయవాడలో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు

## బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు


### లావణ్య ఆధ్వర్యంలో బిజేపి సభ్యత్వ నమోదుకు భారీ స్పందన..

**జ్యోతి నగర్ అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



స్థానిక ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ వారాంతపు సంతలో ఆదివారం బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గొట్టేముక్కుల సురేష్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే మన దేశ భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి భారీగా తరలివచ్చారు ప్రపంచంలోని అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి నిలుస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి, రక్షణకు బిజెపి పాటుపడుతుందని ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాన్ని స్వీకరించాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు భారీ స్పందన లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దపెల్లి జిల్లా ప్రబారి ఆరుముళ్ళ పోచం, రామగుండం ప్రబారి క్యాతం వెంకటరమణ, దళిత మోర్చ జనరల్ సెక్రెటరీ కాసిపేట శివాజీ, సోమారపు అరుణ్ కుమార్ లావణ్య, మంజుల, శ్వేత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేత్రదానం మహా గొప్ప దానం



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 27(అక్షరం న్యూస్)**

నేత్రదాత కుటుంబానికిఅభినందన పత్రం–సదాశయ, ఫౌండేషన్ఆధ్వర్యంలో సంస్మరణ సభఓదెల గ్రామ గొల్లపల్లి కు చెందిన మేకల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి నేత్రాలను దానం చేశారు 11వ రోజు సందర్భంగా అన్నిదానాలోకెళ్ల నేత్రదానం మహా గొప్ప దానమని మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ వంగ రాజమల్లు, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మేర్గు.భీష్మాచారి, మండల కార్యదర్శి క్యాతం మల్లేశం అన్నారు. నేత్రాలను కుటుంబ సభ్యులు భార్య నరసమ్మ. కొడుకు కోడలు బిక్షపతి వనజ కూతురు అల్లుడు రాజేశ్వరి గట్టయ్య మనమలు మనమరాలు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వంగ రాజమల్లు, ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ను నిర్వహించారు. నేత్రదాత కు ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. నేత్ర, అవయవ, దేహదానంపై పలువురికి అవగాహన కల్పించారు. అపోహలు వీడి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 27(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. గడిపె అస్మిక (4) అనే చిన్నారి నీటిసంపులో పడి మృతి చెందింది. సంపత్, స్వర్ణలకు ముగ్గురు పిల్లలు కాగా అస్మిక చిన్న కూతురు. తల్లిదండ్రులు కూలీ పని చేసుకుంటూ జీవిస్తుంటారు. ఆదివారం ఉదయం తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లగా ఇంటివద్ద ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడింది. స్థానికులు గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా, ఆలోపే చిన్నారి మృతి చెందింది. రానున్న రెండు రోజుల్లో చిన్నారి అస్మిక పుట్టినరోజు, అంతలోనే చిన్నారి మృత్యువాత పడడంతో తల్లిదండ్రుల రోదన పలువురిని కంటతడి పెట్టించింది. కాగా జరిగిన ఘటనపై కేసు నమోదు చేస్తున్నట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఉపేందర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 27:**
ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కూరెళ్ల పెద్దఉపేందర్ జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జిల్లా ఆర్యవైశ్య మహాసభను మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పనిచేస్తానని అన్నారు, ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందని, అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## పట్టపగలు వీధి దీపాల వెలుగులు పట్టించుకోని అధికారులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 27(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది అధికారుల అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. గ్రామంలో పట్టపగలు వీధి దీపాలు వెలగడంతో గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. వీధి దీపాలు నిరంతరంగా వెలుగుతున్న, విద్యుత్ ను ఆదా చేయవలసిన అధికారులు, పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విశ్వనాథ కాలనీలో నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉంది.

## నిశ్చయ తాంబూలాల వేడుకకు హాజరైన
### మాజీ ఎంపీపీ దొడ్డశ్రీనివాసరావు...



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27( అక్షరంన్యూస్)**
అన్నారుగూడెం శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపము నందు బాలపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బీసీ సంఘ నాయకులు చిట్టెం నరసింహారావు - రమాదేవి దంపతుల కుమార్తె చిరంజీవి నర్మద కు శివతేజతో ఆదివారం ఉదయం నిశ్చయ తాంబూలాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిరంజీవి నర్మద - శివ తేజలను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో మీ వైవాహిక జీవితం ఆనందంగా గడవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,బాలపేట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల మోహన్ రావు,నాయకులు చిట్టెం వీరయ్య.సూద రామారావు టీచర్,చీకటి వెంకటేశ్వర్లు, పులితేజ,కళ్యాణపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..ద

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం :తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్దిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 18మంది లబ్దిదారులకు రూ. 6,04,500విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులున్నారు.

# వేడుక చే(చూ)ద్దాం రండి..

**నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు..ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు.**
**సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు.రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు,**
**బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు రెడీ..వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఈనెల 28వ తేదీన (రేపు) నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడి జిల్లాను హోరెత్తించేందుకు రెడీ అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 09.00గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఉ ంటుందన్నారు. ఉదయం 10.30గంటలకు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో రక్తదాన శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. 11.00గంటలకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్రోడ్ లో రక్తదాన శిబిరం, 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, మధ్యాహ్నం 12.30గంటలకు ఖమ్మంలోని జీవనసంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాలు ఉ ంటాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాత్రి 08.00గంటలకు ముదిగొండ వెంకటాపురంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలం దరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

## రామవరం ఖబ్రస్తాన్, ఈద్గా అధ్యక్షులుగా ఎస్ కె,ఫహీమ్ దాదా :



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/చుంచుపల్లి /రామవరం /అక్టోబర్ 27/అక్షరం న్యూస్**
మండల పరిధిలోని రామవరం లోని జామా మజీద్, మదీనా మజీద్, జంజం మజీద్, మజీద్ ఏ రహీం ఖురేషి, మజిదే ఆలీ, ఖబ్రస్తాన్ ఈద్గా లకు 25మందితో కమిటీని ఆదివారం ఎన్ను కున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎస్ కె, ఫహీమ్ దాదా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫహీమ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఖబ్రస్తాన్, ఈద్గాను మరింత అభివృద్ధి చేసే విధంగా ఈ కమిటీ పని చేస్తుందని, సాయంత్రం వేళల్లో మృతదేహాన్ని ఖబారస్తాన్ కు తీసుకెళ్లినప్పుడు ఒక్క లైటు లేక రామవరం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడి సమస్యలు ఎన్ని ఉన్నా పరిష్కరిస్తామని అన్నారు. ఈ యొక్క కమిటీ జనరల్ సెక్రెటరీగా, రసూల్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ శమియుద్దిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉస్మాన్, ట్రెజరర్ జావిద్, మరో 20 మందితో ఈ కమిటీ ఎన్నుకోబడింది . ఈ కార్యక్రమంలోఖాసీం కురేసి, అజ్మత్ పాషా, ఉస్మాన్ , జాకీర్, సత్తార్, అంకుష్, మక్బూల్ బాషా, ఖయ్యూమ్, హనీఫ్, జలీల్, అజీజ్, జానీ, పాషా,మైను, రసూల్, షౌకత్, గౌస్, మౌలానా, మసూద్, మునవర్, కమార్, అక్బర్, సలీం, అస్లాం, తదితరులు పాల్గొన్నారు...

## ఉచిత వైద్య పరీక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 27:**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాధపల్లి స్టేషన్ అధ్యక్షుడు కందుల అనిల్ కు మార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మధుమేహ వ్యాధి పరీక్షా శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 50 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యకుడు కందుల అనిల్ కు మార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్మికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, లక్ష్మణ్, రవికుమార్, రహీం పాష, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "కుడ" ఏర్పాటుతో ప్రజలపై పెరగనున్న పన్నుల భారం

**కుడ ఏర్పాటు ఎందుకోసం...? ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కడమేనా...?**
**కుడ ఏర్పాటు తో మున్సిపాలిటీ వచ్చే ఆదాయానికి గండి మీడియా సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.27/ అక్షరం న్యూస్:**
కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు ఎవరి కోసమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాతవి 15 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల కొత్తగా 13 అథారిటీలను ఏర్పాటు చేయగా కొత్తగూడెం(కుడ) మినహా మిగతా అన్ని కూడా 100 కు పైగా గ్రామాలు ఉన్నాయని, కానీ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్న కుడలో మాత్రం ఒకే ఒక్క గ్రామాన్ని కలిపారని ,దీని వల్ల అభివృది ఏవిధంగా సాధ్యమవుతుందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఖమ్మం(సుడా)లో 325 గ్రామాలు, సూర్యాపేటలో 264 గ్రామాలు, అయిదు మున్సిపాలిటీలు ఉండగా... కొత్తగూడెంలో మాత్రం కేవలం ఒకే ఒక్క గ్రామాన్ని కలిపారని దీని వల్ల కలిగే ఉపయోగాలు ఏమిటని ప్రశ్నించారు. గతంలో బిల్డింగ్ ల అనుమతులకు డెవలప్మెంట్ చార్జెస్ మున్సిపాలిటీ వారు తీసుకునే వారని, ఇప్పుడు అవి కుడా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు తీసుకోవడం మూలంగా మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలపై భారీగా పన్నుల భారం పడుతుందని పేర్కొన్నారు. అసలు కుడ అనేది ఏ ప్రాతిపదికన తీసుకువచ్చారని ఆయన ప్రశ్నించారు. 23 సంవత్సరాలుగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగక అభివృద్ధి కుంటుపడిందని, ఏజన్సీ సమస్య పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజన్సీ చట్టాలను తుంగలో తొక్కి హడావుడి చేయడమేంటని నిలదీశారు. కుడ వల్ల గ్రామీణ ప్రాంతాల వారు హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, కొత్తగూడెం పట్టణ, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల అధ్యక్షులు, వెంకట్, దిలీప్ గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గురు అకాడమీ విద్యార్థుల ప్రతిభ

### జాతీయ కరాటే పోటీలకు ముల్కనూర్ విద్యార్థుల ఎంపిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 27(అక్షరం న్యూస్):**
రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫు పోటీలలో ముల్కనూర్ కి చెందిన గురు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం కాజీపేట్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు పోటీల్లో రెండు బంగారు పతకాలు, మూడు సిల్వర్, ఒకటి రజత పతకం సాధించారు. సాయి క్రిష్, క్రిస్టి బంగారు పతకాన్ని సాధించగా, వివేక్, శ్రీహస్, హారిక సిల్వర్ పతకాన్ని గెలుచుకున్నారు.నవ్యలత రజత పతకాన్ని కైవసం చేసుకుంది.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డిసెంబర్ 15 న హైదరాబాద్ యూసఫ్ గూడ లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటారని కోచ్ శివ తెలిపారు.

# పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, రోగులకు పండ్లు పంపిణీ..




**మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా నిర్వహణ..దవివరాలు వెల్లడించిన పీఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు దుంపల రవికుమార్**

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఈనెల 28న ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుంచి రోటరీనగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పీఎస్ఆర్ యూత్ నగర అధ్యక్షులు దుంపల రవికుమార్ పేర్కొన్నారు. ఉదయం 10.00గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరువుతారని తెలిపారు. కావున పీఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ, పండ్ల పంపిణీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని దుంపల రవికుమార్ కోరారు.

# రామగిరి ఖిల్లా ను సందర్శించిన రిజిస్టర్ కే వెంకటేశ్వరరావు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 26 అక్షరం న్యూస్:**
జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ రిజిస్టార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సతీమణి రాష్ట్ర పోలీస్ విభాగంలో అకౌంటెంట్స్ అధికారిగా పనిచేస్తున్న రామలక్ష్మి తో కలిసి చారిత్రాత్మకమైన నటువంటి రామగిరి కిల్లాను ఆదివారం సందర్శించారు. నాలుగు గంటల పాటు రామగిరి కిల్లాను పర్యటించిన రిజిస్టార్ చరిత్రాత్మకమైనటువంటి కట్టడాలను ప్రదేశాలను తిలకించి ముగ్ధులైనారు. ఆయన వెంట రిజిస్టార్ పిఏ భాస్కర్ జేఎన్టీయూ మంథని పరిపాలన అధికారి సుమన్ ఉన్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 26 అక్షరం న్యూస్:**
పెద్దపల్లి జిల్లా స్వరూప గార్డెన్లో నవంబర్ మూడో తేదీన జరిగే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ చింతపండు మహేందర్, తదితరులు హాజరుకా నున్నారని కావున పెద్దపల్లి జిల్లా లోని మున్నూరు కాపు సంఘం నాయకులు, వివిధ గ్రామాల కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మున్నూరు కాపు జిల్లా యువత అధ్యక్షులు తోగరి సురేష్, రామగిరి మండలం మున్నూరు కాపు యువత అధ్యక్షుడు చీటీ సందీప్, ఆకుల నారాయణ పటేల్, శివ పటేల్, సైన్ల సత్యనారాయణ పటేల్ తదితరులు ఉన్నారు.

# దీపావళి పండుగ దృష్ట్యా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించొద్దు

**గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టండి**

**స్మశానవాటికలో పారిశుద్ధ్యం, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయండి**

**మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే : కూనంనేని**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.27/ అక్షరం న్యూస్**
దీపావళి పండుగ పర్వదినంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, గ్రామాలను విద్యుత్ సౌకర్యంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ విస్తృతంగా చేపట్టణాలని, స్మశానవాటికలో పారిశుద్ధ్యం, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్, గ్రామపంచాయతి, అగ్నిమాపక శాఖా అధికారులకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ప్రతి బస్తీలో, గ్రామంలో మరమ్మతులకు గురైన విద్యుత్ దీపాలను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చేపట్టణాలని, కొత్తగూడెం, మున్సిపల్ ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలు, సెంటర్ లైటింగ్ విధానాన్ని సరిచేయాలని, ప్రధాన రహదారిలో గ్రామాల్లో విద్యుత్ దీపాలను సరిచేయాలని, గామాల్లో, విధుల్లో విద్యుత్తుతోపాటు, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలు పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు వందలాదిగా స్మశానవాటికలు వెళతారని, స్మశానవాటికలు శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగినా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి :

## కలెక్టర్ జితేష్ వి . పాటిల్...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :**
28వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆర్ అండ్ బి స్థలాలలో అక్రమ కట్టడాలు

## పక్కా భవనాలతో నిర్మాణాలు...



**రూ. 3000 నుంచి 4000 వరకు అద్దె వసూలు చేస్తున్న ఆక్రమణకారులు...**
**సకాలంలో అద్దె చెల్లించకపోతే షాపు కాళీ చేయండి అని హుకుం లు జారి...?**
**సొమ్మొకడిది.. సోకొకడిది.. అనే తీరులో వ్యవహరిస్తున్న ఆక్రమణదారులు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపహాడ్ /అక్టోబర్-27/ అక్షరం న్యూస్/**
చెట్టు ఒకడు నాటితే దాని ఫలాలు వేరే వారు అమ్ముకున్నట్లుగా, ఆర్ అండ్ బి స్థలాలను కొంత మంది ఆక్రమించి అందులో పక్కా భవనాలు,రూములు కట్టించి అద్దెలకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తంతు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నెలకొంది. బూర్గంపాడు గ్రామంలో ప్రధాన రహదారులకు ఇరు ప్రక్కల ఉన్న ఆర్ అండ్ బి స్థలాలను కొంతమంది ఆక్రమించి వాటిలో రూములు కట్టించి వాటిని నెలకు రూ/3000 నుంచి 4000 వరకు అద్దెలు వసూలు చేస్తున్నారునే ఆరోపణలు బలంగానే వినపడుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా బూర్గంపాడు గ్రామం లో ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించి వాటిని కొంతమంది వారి ఇష్టానుసారంగా అద్దెలకిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు గట్టిగానే వినపడుతున్నాయి.వీరు ఎలాంటి మూల్యం చెల్లించకుండా, పుక్కట్లో వచ్చిన ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించడమే కాకుండా వారి కుటుంబాలు నివాసం ఉండే రీతిగా రూములను నిర్మిస్తున్నారు.విద్యుత్ మీటర్లు ఎలా ఇచ్చారు ..? ఏదైనా ఒక గృహానికి గాని, దుకాణాలకు గాని కొత్తగా మీటర్ కావాలంటే, గ్రామ పంచాయతీ నుండి (ఎన్ఓసి )నో అబ్జెక్షన్ లెటర్ తో పాటు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దుకాణాల కైతే అగ్రిమెంట్ తో కూడిన పత్రాలు విద్యుత్ శాఖ అధికారులకు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండా బూర్గంపాడు గ్రామంలో ఆర్ అండ్ బి స్థలాల్లో నిర్మించిన దుకాణాలకు విద్యుత్ శాఖ వారు కరెంట్ మీటర్లు ఎలా ఇచ్చారని ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఆర్ అండ్ బి స్థలాలలో అక్రమ కట్టడాల వారిపై చర్యలు చేపట్టాలని, విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్టిపిసి గ్రీన్ బెల్ట్ చిరు వ్యాపార బాధితులకి వెంటనే లక్ష రూపాయలు రిలీఫ్ ఫండ్ మరియు పునరావాసం కల్పించాలి



**జ్యోతి నగర్ అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
నేటికీ ఏడు నెలలు అయినా ఎన్టిపిసిలోని గ్రీన్ బెల్ట్ లో చిరు వ్యాపారాల బాధితులకి ఈరోజు వరకి జాగా ఇవ్వలేదని న్యూ ఇండియా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జెవి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. టే లాలు తొలగించి షెడ్యూల్ కూల్చివేసి ఇప్పటివరకు వారికి ఎలాంటి న్యాయం జరగలేద ని ఆయన అన్నారు. కట్టుకొనికి పైసలు ఇయ్యాలేదు.. ప్రభుత్వం చే వాణిజ్య వ్యాపార కాంప్లెక్స్ అన్న కట్టలేదు.. టెంపరరీగా ఎన్ టి పి సి భూమిలో శనివారం అంగట్లో షాపులు పెట్టుకోమంటిరి ఆ ఎన్టిపిసి వాల్లు వచ్చి చుట్టు ప్రహరీ గోడ పెట్టి తొవ్వ బంద్ చేసినారు.. మంచిగా బతుకుతున్న వాళ్ళు రోడు పాలు అయిరి. నేటికీ అతిగతి లేకుండా వున్నది.. నష్టపోతున్న వాళ్లకి నష్టపరిహారం చెల్లించిన తర్వాత పునర్వాసం కల్పించిన తర్వాత వారిని తిరిగి యధాస్థితికి తీసుకురావాలి... ఇవి ఏమి చేయకుండా వారి జీవితాలను చిదిమేయకండి.. వారికి ఒక అతి గతి దిశా నిర్దేశం చూపెట్టిన తర్వాత వారికి పునర్వాసం కల్పించి పరిహారం చెల్లించి తిరిగి వారిని ఆర్థికంగా వ్యాపార పరంగా యధాస్థితిని పొందిన తర్వాతనే మరొక చర్య చేపట్టాలని ఈ సందర్భంగా న్యూ ఇండియా పార్టీ నుంచి మిమ్మల్ని కోరుతున్నాము ఒక తండ్రి పాత్ర పోషించాలని కోరుచున్నాము..మీకు చేడుపేరు రాకూడదు..వారి జీవితాలు చిదిమి పోకూడదు..అలాగే మీరు అనుకున్న లక్ష్యం నెరవేరాలని ఈరోజు సమావేశంలో న్యూ ఇండియా పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ జె.వి.రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జనగామ లక్ష్మీనారాయణ జాతీయ ఉపాధ్యక్షులు,అశోకు వేముల జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ", నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ రు డా ఏర్పాటుతో అభివృద్ధి కానున్న మున్సిపాలిటీలు

**జ్యోతి నగర్ అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎట్టకేలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృషి ఫలించింది. కలలో కూడా సాధ్యం కాదని అనుకున్న రుడ ఏర్పాటు ఖాయమైంది. రామగుండం పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలను కలుపుకొని రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. జనగామ గ్రామపంచాయతీ గా ఉన్న ఈ ప్రాంతం ఆ తర్వాత 1989లో నోటిఫైడ్ ఏరియాగా మారింది. నోటిఫైడ్ ఏరియాకు తొలుత జిల్లా కలెక్టర్ ప్రభాకర్ డి.తామస్ ను ఎంపిక చేశారు. అప్పటి ఎమ్మెల్యే మాతంగి నరసయ్య పట్టు పట్టి తానే చైర్మన్గా ప్రభుత్వంతో కమిటీ వచ్చేలా చూశారు. అలా రెండవ చైర్మన్ గా మాతంగి నర్సయ్య పని చేశారు. ఆ తర్వాత 94 నుంచి అప్పటి శాసనసభ్యులు మాల మల్లేశం చైర్మన్ గా పనిచేశారు. 1997 లో రామగుండం మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. మున్సిపల్ తొలి చైర్మన్గా డైరెక్ట్ గా జరిగిన ఎన్నికల్లో సోమవారం సత్యనారాయణ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆ తర్వాత పరోక్ష పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో బడికల రాజలింగం చైర్మన్ పనిచేస్తారు. ఆ తర్వాత రామగుండం మున్సిపాలిటీని కార్పొరేషన్ గా మార్చారు. మేయర్ గా. తొలిసారి కొంకటి లక్ష్మీనారాయణ ఆ తర్వాత జాలి రాజమణి ప్రస్తుతం బంగి అనిల్ కుమార్ పనిచేస్తున్నారు. అయితే కార్పొరేషన్ యధావిధిగా కొనసాగుతుంది. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రుడా మారుస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు ప్రధాన నగరాలు మరియు పట్టణాల చుట్టూ చక్కటి సమగ్రమైన మరియు ప్రణాళికాబద్ధమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్లాన్ చేయడానికి మరియు నిర్ధారించడానికి ఏర్పాటు చేయబడ్డాయి, తద్వారా అటువంటి పరిధీయ ప్రాంతాలు మరియు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో పట్టణీకరణ వృద్ధి ప్రణాళికాబద్ధంగా మరియు పట్టణ విస్తరణ జరుగుతుంది. మరియు అనియంత్రిత. అభివృద్ధిని నివారించవచ్చు. రోడ్ నెట్‌వర్క్, నీటి సరఫరా, ఉపాధి అవకాశాలు మరియు శాటిలైట్ టౌన్‌షిప్‌ల పెరుగుదలతో సహా అటువంటి సబర్బన్ ప్రాంతాల సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను కలిగి ఉండటం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పని. హైదరాబాద్ చుట్టూ పట్టణీకరణను రూపొందించడంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ సాధించిన విజయమే ఉదాహరణ. తెలంగాణ ప్రభుత్వం తదనుగుణంగా రాష్ట్రంలో అనేక కార్బన్ డెవలప్మెంట్ అథారిటీలను ఏర్పాటు చేసింది. రామగుండం యొక్క వ్యూహాత్మక స్థానం మరియు పట్టణీకరణ మరియు ప్రాంతంలో కీలక పాత్రలో దాని భవిష్యత్తు పరిధిని పరిగణనలోకి తీసుకుని, రామగుండం మరియు ప్రాంతాలకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. "రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ" నామకరణంతో పెద్దపల్లి జిల్లాలో. 2. పై లక్ష్యాలను సాధించడానికి మరియు రామగుండం పట్టణాన్ని మరియు జిల్లా పరిధిలోని ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (1) మరియు సెక్షన్ 3లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అందించబడిన అధికారాలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది. తెలంగాణ అర్బన్ ఏరియాస్ (అభివృద్ధి) చట్టం, 1975 దీని ద్వారా రామగుండం కోసం 'అభివృద్ధి ప్రాంతాన్ని' ప్రకటించి దానికి "రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ" అని పేరు పెట్టింది. రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, రామగుండంలో రామగుండం పట్టణం మరియు పెద్దపల్లి జిల్లాలోని (1) మున్సిపల్ కార్పొరేషన్, (3) మునిసిపాలిటీలు మరియు (107) గ్రామాలతో కూడిన ఇతర ప్రాంతాలను కలిగి ఉంటుంది, ప్రభుత్వం 2వ లేఖ ద్వారా పైన చదివిన మరియు పేర్కొన్న విధంగా నోటిఫికేషన్-%×% ఈ %+.ా%కి అనుబంధించబడింది ఇంకా, ఈ %+.ా%కి అనుబంధించబడిన నోటిఫికేషన్-%×శ్రీ%లో పేర్కొన్న దాని కోసం ప్రభుత్వం ఒక అథారిటీని కూడా ఏర్పాటు చేస్తుంది. 3. అనుబంధిత నోటిఫికేషన్‌లు 15-10-2024 తేదీ తెలంగాణ గెజిట్ యొక్క అసాధారణ సంచికలో ప్రచురించబడతాయి. రుడగా ఏర్పాటు చేయడం పట్ల రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ఉత్తంకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ ప్రయోజనాలు తెలుసా?



ఆరోగ్య బీమా పాలసీ గురించి అందరికీ తెలిసిందే. ఆసుపత్రిలో వైద్య ఖర్చులను చూసుకోవడమే కాకుండా, డే-కేర్ ట్రీట్‌మెంట్స్, ఆయుష్ ప్రయోజనాలు, మానసిక ఆరోగ్య సంరక్షణను కూడా ఆరోగ్య బీమా కవర్ చేస్తుంది. ఆరోగ్య బీమా పాలసీ అందించే మరో ముఖ్యమైన ప్రయోజనం 'డొమిసిలియరీ హాస్పిటలైజేషన్'. వైద్య పరిస్థితి కారణంగా రోగి ఆసుపత్రిలో చేరలేనప్పుడు లేదా పాలసీదారుడు ఇంట్లో చికిత్స పొందాలని వైద్యుడు సూచించినప్పుడు దీన్ని 'డొమిసిలియరీ హాస్పిటలైజేషన్' అంటారు. ఇది ఆరోగ్య బీమా అందించే ముఖ్యమైన ప్రయోజనంతో కూడిన కవరేజ్. ఈ కవరేజ్‌లో రోగికి వారి ఇంటిలోనే వైద్య చికిత్సను సూచిస్తుంది. ఆసుపత్రి పడకలు లేదా నిర్దిష్ట వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల బీమా చేయించుకున్న వ్యక్తి ఆసుపత్రిలో చేరలేని పరిస్థితుల్లో ఈ రకమైన కవరేజ్ ఉపయోగపడుతుంది.

### ఎవరికి ప్రయోజనం?

దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా మంచాన పడిన రోగికి నిరంతరం వైద్య సంరక్షణ అవసరం. కానీ, ఆ రోగి ఆసుపత్రిలో అడ్మిట్ కావాలంటే ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి ఉంటుంది. దీనివల్ల ఆసుపత్రి గది, బెడ్ అద్దె ఖర్చులు బాగా పెరిగిపోతాయి. బీమా ఉన్నా సరే అది కూడా సరిపోకపోవచ్చు. లేదా రోగి ఆర్థిక పరిస్థితి ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండడానికి సహకరించకపోవచ్చు. ఇలాంటి పరిస్థితిలో డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవర్‌తో రోగి ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే అవసరమైన వైద్య చికిత్సను పొందవచ్చు. దీర్ఘకాలిక వైద్య సంరక్షణ అవసరంతో పాటు ఆసుపత్రిలో చేరడం సౌకర్యంగా లేని రోగులకు ఈ రకమైన కవర్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవర్‌లో నర్సింగ్ కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, ఇంటిలో రోగికి చికిత్స కోసం అవసరమైన మందులు వంటి వైద్య ఖర్చులు కవర్ అవుతాయి. ఇంటెన్సివ్ కేర్ లేకుండా వైద్య సహాయం అవసరమైన రోగులకు ఇది మెరుగైన ఆప్షన్ అని చెప్పవచ్చు.

### ఇది ఎలా పనిచేస్తుంది?

వైద్యుడిని సంప్రదించిన తర్వాత రోగి వైద్య చికిత్సకు అవసరమయ్యే విధానాలను/పద్ధతులను డాక్టర్ అంచనా వేస్తారు. అతడి పరిస్థితికి సంబంధించిన స్వభావం, తీవ్రత ఆధారంగా రోగి డొమిసిలియరీ హాస్పిటలైజేషన్‌కు అర్హుడో, కాదో డాక్టర్ నిర్ణయిస్తారు. ఇంటి వద్దే చికిత్స అవసరమని భావిస్తే.. రోగికి చికిత్సలో భాగంగా ఆక్సిజన్ సిలిండర్లు, నెబ్యులైజర్లు మొదలైన అవసరమైన వైద్య పరికరాలు ఇంటి వద్ద అమర్చుతారు. అవసరమైతే ఒక నర్సు లేదా సంరక్షకుడిని ఆసుపత్రి నియమిస్తుంది. వారు రోగి ఇంటి వద్ద ఉండి అవసరమైన వైద్య సంరక్షణను అందిస్తూ, పేషెంట్‌కు సంబంధించిన పురోగతిని పర్యవేక్షిస్తూ, దాన్ని వైద్యుడికి నివేదిస్తారు. చికిత్స పూర్తయితే తదుపరి కార్యచరణకు ఫాలో-అప్ కోసం వైద్యుడిని సంప్రదిస్తారు.

### ప్రయోజనాలు

డొమిసిలియరీ హాస్పిటలైజేషన్‌తో అనేక ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. ముఖ్యంగా ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నది. ఆసుపత్రి గది అద్దెలు ఇందులో ఉండవు. రోగి వారి సొంతింటిలో సౌకర్యంగా వైద్య సంరక్షణను పొందొచ్చు. తరచూ కదులుతూ ఉంటే ఇబ్బంది పడేవారికి లేదా దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్నవారికి ప్రత్యేకంగా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇంటిలో ఉండే సొంత కుటుంబ సభ్యుల తోడ్పాటుతో వైద్య సేవలు పొందడం వల్ల రోగి వేగంగా కొలుకునే అవకాశముంది. ఆసుపత్రిలో సహజంగా ఉండే ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఇంటి వాతావరణం రోగిని కాపాడుతుంది. క్యాష్‌లెస్ హాస్పిటలైజేషన్, రీయింబర్స్‌మెంట్ రెండింటికీ సంబంధించిన క్లెయిం ప్రక్రియ ఈ బీమాలో ఉంటుంది.

### మినహాయింపులు

డొమిసిలియరీ హాస్పిటలైజేషన్.. బీమా పాలసీని పొందే ముందు ఉన్న అనారోగ్యాలను కవర్ చేయకపోవచ్చు. వెయిటింగ్ పీరియడ్ వర్తిస్తుంది. ప్రయోగాత్మక లేదా నిరూపితం కాని వైద్య చికిత్సలు డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవరేజ్ కింద మినహాయింపులకు లోబడి ఉండవచ్చు. కాస్మెటిక్ సర్జరీ, వంధ్యత్వ చికిత్సలు, బరువు తగ్గించే శస్త్ర చికిత్స వంటి అనేక వైద్య విధానాలు, చికిత్సలు సాధారణంగా కవర్ అవ్వవు. దేశం వెలుపల పొందిన ఏదైనా వైద్య చికిత్సకు రీయింబర్స్‌మెంట్ ఉండదు. ఆమోదం లేని ప్రిస్క్రిప్షన్ ఔషధాలు ఈ కవరేజ్ నుంచి మినహాయింపు ఉంటుంది. ఉద్దేశపూర్వకంగా చేసుకున్న గాయాలను కవర్ చేయదు. మాదకద్రవ్య దుర్వినియోగం లేదా వ్యసనానికి సంబంధించిన చికిత్స కోసం కవరేజీని అందించకపోవచ్చు. మానసిక అనారోగ్యానికి సంబంధించిన చికిత్సకు కూడా కవరేజ్ ఉండదు. బ్రాంకైటిస్, మూర్ఛ రోగం, అస్తమా, దగ్గు, జలుబు లేదా ఇన్‌ఫ్లూయెంజా, డయాబెటీస్, దీర్ఘకాలిక నెఫ్రిటిస్, విరేచనాలు, గ్యాస్ట్రో-ఎంటెరిటీస్, కీళ్లనొప్పులు, రుమాటిజం, రక్తపోటు, టాన్సిలిటిస్ మొదలైన రోగాలకు డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ కవరేజ్ ఉండదు. ఆయుర్వేదం, హెూమియోపతి చికిత్సలకు కూడా కవరేజ్ ఉండదు. చికిత్సకు సిద్ధమయిన ప్రతి రోగికీ డొమిసిలియరీ హాస్పిటలైజేషన్ సాధ్యం కాదు. రోగి ఆసుపత్రిలో బెడ్‌ను పొందలేకపోయాడని లేదా అలాంటి పరిస్థితులు లేవని రోగి నిరూపించాలి. అర్హత ఉన్న రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ ద్వారా రాతపూర్వకంగా సిఫార్సు తప్పనిసరి. కరోనా కవచ్ మెడికల్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన చికిత్సను ఇది కవర్ చేస్తుంది. డొమిసిలియరీ చికిత్సను పొందేందుకు, బీమా చేసిన వ్యక్తి కనీసం మూడు రోజుల పాటు ఇంటిని ఆధారంగా చేసుకుని చికిత్స పొందవలసి ఉంటుంది. ఈ బీమా సౌకర్యం అన్ని బీమా సంస్థలు సమగ్ర కవరేజీలో భాగంగా ఇవ్వకపోవచ్చు. అలాంటప్పుడు అదనపు ప్రీమియంతో రైడర్‌గా తీసుకోవాలి. ఖర్చులను క్లెయిం చేస్తున్నప్పుడు, అవసరమైన అన్ని చికిత్స బిల్లులు, డాక్టర్ ప్రిస్క్రిప్షన్లను భద్రపరచుకోవాలి. మీ బీమా సంస్థ.. రోగికి సంబంధించిన డాక్యుమెంట్స్ అడిగినప్పుడు వెంటనే అందించవచ్చు.

# బిజినెస్

## చాట్‌జీపీటీలో కొత్త ఫీచర్.. ఇకపై సమాధానాలు వినొచ్చు



ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జీపీటీ ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్స్ట్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. వెబ్ వెర్షన్‌తో పాటు ఐఓఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జీపీటీ-4, జీపీటీ-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్స్ట్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్స్ట్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జీపీటీ ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జీపీటీ వాడుకను మరింత సులభంగా మార్చటంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది. ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతో టైపింగ్ రానివారు సైతం ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకోవచ్చు. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు సైతం క్రమంగా ఈతరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## డెలివరీ తర్వాత.. ఫిట్‌గా ఉండాలంటే..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అటు శారీరకంగా.. ఇటు మానసికంగా.. ఫిట్‌గా తయారుకావచ్చన్న సంగతి తెలిసిందే. అయితే..ప్రసవానంతరం కూడా సరైన ఎక్సర్‌సైజ్ ప్రారంభిస్తే మళ్లీ ఫిట్‌గా తయారయ్యే అవకాశం ఉంది. ఈక్రమంలో బిడ్డ పుట్టిన తర్వాత వ్యాయామాలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

### వైద్య సలహా తప్పనిసరి!

బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కొందరు మహిళలు అవగాహనా లోపంతో వాళ్లిష్ట ప్రకారం, వాళ్లకు ఇష్టమొచ్చిన వ్యాయామాలు చేస్తుంటారు. దీనివల్ల వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ప్రసవానంతరం వ్యాయామం మొదలుపెట్టాలనుకుంటే మాత్రం.. ఎప్పుడు మొదలుపెట్టాలి? ఏయే వ్యాయామాలు చేయాలి? ఎంతసేపు చేయాలి? తదితర విషయాల్లో డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి. ప్రయోజనాలు.. ప్రెగ్నెన్సీ సమయంలో చాలామంది మహిళలు బరువు పెరగడం సహజం. కాబట్టి వ్యాయామం వల్ల శరీరంలోని క్యాలరీలు తగ్గి తద్వారా బరువు తగ్గే అవకాశం ఉంది. ప్రసవానంతరం శరీరంలోని అవయవాలు కాస్త బలహీనంగా, సెన్సిటివ్‌గా తయారవుతాయి. కాబట్టి బరువులెత్తడం, వేగంగా చేసే పనులు.. మొదలైనవి చేయకపోవడం మంచిది. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఫిట్‌గా తయారవడానికి వాకింగ్ చేయడం మాత్రం మరచిపోవద్దు. వాకింగ్ చేసేటప్పుడు కాస్త వంగినట్లుగా కాకుండా నిటారుగా నడవాలి. ప్రసవానంతరం చాలామంది మహిళల్లో శక్తిస్థాయులు తగ్గిపోతాయి. ఫలితంగా నీరసపడిపోతారు. మళ్లీ వారి శరీరానికి శక్తి అందాలంటే వ్యాయామం చేయడం తప్పనిసరి. తల్లయిన తర్వాత కొందరు మహిళలు పలు రకాల కారణాల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. ఏదో తెలియని భయంతో ఉంటారు. వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారై ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అటు శారీరకంగానూ.. ఇటు మానసికంగానూ ప్రశాంతత చేకూరుతుంది. వ్యాయామం వల్ల రాత్రుళ్లు నిద్ర బాగా పట్టే అవకాశమూ ఉంది. ప్రసవానంతరం కొంతమంది మహిళల్లో నడుంనొప్పి, కాళ్లనొప్పులు.. వంటివి వస్తాయి. అలాంటప్పుడు వ్యాయామమే ఈ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతుంది. అయితే ముందు చెప్పుకున్నట్లుగా.. ప్రసవానంతరం వ్యాయామాలు ఎప్పుడు ప్రారంభించాలిబీ ఎలాంటి వ్యాయామం ఎంతసేపు చేయాలన్న విషయంలో మాత్రం వైద్యుని సంప్రదించిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలి.



## తాటి బెల్లం ప్రయోజనాలు తెలిస్తే, మీరు అస్సలు వదలరు!



పోషకవిలువలు పుష్కలంగా ఉండే తాటిబెల్లాన్ని చక్కెరకు ప్రత్యామ్నాయంగా వాడొచ్చు అంటున్నారు నిపుణులు. నెలసరి సమస్యలుసహా పలురకాల అనారోగ్యాలను దూరం చేసి, ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో ఇస్తుందని సూచిస్తున్నారు. తాటిబెల్లంలోని ఖనిజలవణాలు చక్కెరతో పోలిస్తే 60 రెట్లు ఎక్కువ. కాబట్టి.. టీ, కాఫీ, పండ్లరసాలకు ఈ బెల్లాన్ని వినియోగించొచ్చు. జీర్ణక్రియ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి అజీర్తిని దూరం చేస్తుంది. శరీరం నుంచి వ్యర్థాలను బయటకు పంపి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. ఇందులోని పీచు మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

ఇందులోని ఇనుము, మెగ్నీషియం రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచుతాయి. దీంతో రక్తహీనత ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ నుంచి చర్మాన్ని కాపాడతాయి. ఎక్కువ మోతాదులో ఉండే కాల్షియం, పొటాషియం, భాస్వరం ఎముకల బలహీనత నుంచి రక్షిస్తాయి. నెలసరి, అధిక బరువు సమస్యలకు చెక్ పెడుతుంది. మైగ్రేన్ వచ్చినప్పుడు నోట్లో చెంచా బెల్లం పొడి వేసి చప్పరిస్తే ఉపశమనం కలుగుతుంది. వేసవి వేడి నుంచి శరీరాన్ని చల్లబరుస్తుంది. పొడిదగ్గు, జలుబు వంటివాటికి ఇది ఔషధంలా పనిచేస్తుంది. గోరువెచ్చని కప్పు పాలల్లో చెంచా తాటిబెల్లం పొడి, పావుచెంచా మిరియాలపొడి కలిపి తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. జలుబు వల్ల చేరిన శ్లేష్మాన్ని తొలగించి, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. ఆస్తమాకీ దూరంగా ఉండొచ్చు.



## పీసీఓఎస్ నుంచి ఉపశమనం..

జీవనశైలి మార్పులూ, ఇతరత్రా కారణాలతో... పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్(పీసీఓఎస్) బారిన పడుతోన్న మహిళల సంఖ్య ఎక్కువే. దీనికి పరిష్కారంగా మందులు వాడటం, వ్యాయామం చేయడమే కాదు...ఆహారంలోనూ తగినన్ని మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. మెంతులను.. రక్తంలో చక్కెరస్థాయులను అదుపులో ఉంచి ఇన్సులిన్‌ను క్రమం తప్పకుండా చూస్తాయివి. కొలెస్ట్రాల్‌నూ తగ్గిస్తాయి. రోజూ పావుకప్పు గోరువెచ్చని నీటిలో చిటికెడు మెంతిపిండి కలిపి తాగితే చాలు. రాగులు.. గ్లూటెన్ ఫ్రీగా పిలిచే రాగుల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఈ పిండితో చేసే రోటీ, దోశ, జావ వంటివి రోజూ తినొచ్చు. పచ్చగా.. ముదురాకుపచ్చని ఆకుకూరల్లో పీచు ఎక్కువగా, కెలోరీలు తక్కువగా ఉండటంతో అధికబరువు సమస్య అదుపులో ఉంటుంది. బి విటమిన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఫలితంగా శరీరంలో ఇన్సులిన్ సమన్వయం అవుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది, అవిసెలు... పీచు, ఒమేగా-3 నిండుగా ఉండే ఈ విత్తనాలు యాండ్రోజన్ స్థాయులను తగ్గిస్తాయి. పీసీఓఎస్ సమస్యను అదుపులో ఉంచుతాయి. ఇవే కాదు... చిలగడ దుంపలు, బాదం, గుమ్మడి విత్తనాలు, చిక్కుడు, శనగలు, అవకాడో వంటివాటినీ వారానికి కనీసం రెండు మూడు సార్లైనా తీసుకోవాలి.

# ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో ఎంత బిజీగా ఉన్న ఆరోగ్య మెళకువలు పాటించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి...

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి..

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అమరవీరుల స్తూపం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు కొన్ని హామీలను ప్రవేశపెట్టింది. ప్రతి ఉద్యమకారుడుకి 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని , అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని ,అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పెన్షన్ ని ఇస్తానని చెప్పటం జరిగింది. కావున మీకై మీరే పొందుపరిచారు, మాట ఇచ్చారు, కాబట్టి ఆ మాటను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారెంటీల పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని వాగ్దానం చేశారు. మాకు సోనియా గాంధీ మీద అపారమైన విశ్వాసం నమ్మకం ఉన్నది . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ ,బచ్చల పద్మాచారి, రాచమల్ల ఉమా యాదవ్, లింగన్న బోయిన సతీష్, రెడ్డబోయిన వరలక్ష్మి ,ఎస్ డి బురాన్, శ్రీనివాస్ నాయక్, ఆసిఫ్ ,పెళ్లూరు విజయకుమార్ ,వసీం, నవీన్, కామని అనంతలక్ష్మి ,స్వరూప, ధనలక్ష్మి, యాక లక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 27: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాధపల్లి స్టేషన్ అద్యక్షుడు కందుల అనిల్ కు మార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మధుమేహ వ్యాది పరీక్షా శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 50 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యకుడు కందుల అనిల్ కు మార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్మికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, లక్ష్మణ్, రవికుమార్, రహీం పాష, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయవాదులు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆదిగమించి మహిళా హక్కుల పరిరక్షణకు తోడ్పాడాలి :

**- ప్రముఖ జర్నలిస్ట్ సి. వనజ..**




ఖమ్మం//అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐ ఎల్ యు) తెలంగాణ రాష్ట్ర తృతీయ సదస్సు ఆదివారం ఉదయం గం.10.30 ని. లకు ఖమ్మం బైపాస్ రోడ్ లోని సప్తపది ఫంక్షన్ హాల్ లో ప్రారంభమయింది. మొదటగా ఐలు జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. సదస్సు అధ్యక్షురాలిగా చందాల శైలజ వ్యవహారించారు. సదస్సులో ముఖ్య అతిధిగా ప్రముఖ జర్నలిస్ట్ సి. వనజ సమాజ నిర్మాణంలో మహిళా న్యాయవాదుల పాత్రను అదే విధంగా మహిళా న్యాయవాదులు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆదిగమించి మహిళా హక్కుల పరిరక్షణకు తోడ్పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసెప్షన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నల్లమల నవీన్ చైతన్య, మీసాల వెంకటేశ్వర్లు, ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ బోడేపూడి చంద్రశేఖర ఆజాద్ ఏడునూతల శ్రీనివాస రావు,ఐలు రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాస రావు, ఐలు సీనియర్ నాయకులు జక్కంపూడి నాగేశ్వర రావు, వంజాకుల లక్షినారాయణ, తన్నీరు పాపయ్య, వై. నాగేశ్వర రావు,ఐలు మహిళా నాయకురాళ్లు మోతుకూరి వనజ, పి. రామలక్ష్మి, శ్రీలక్ష్మి, ఐలు ఖమ్మం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పబ్బతి రామబ్రహ్మం, పి. కిషోర్ బాబు, ఖమ్మం బార్ ఉపాధ్యక్షుడు కే. ఉపేంద్ర రెడ్డి, జాయింట్ కార్యదర్శి కే. వెంకటేశ్వర రావు పాల్గొన్నారు...

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**






ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27 ( అక్షరంన్యూస్)

ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో ఎంత బిజీగా ఉన్న ఆరోగ్య మెళకువలు పాటించి మన

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ

ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సూచించారు. వైరాలోని కామిశెట్టి కళ్యాణ మండపంలో కామిశెట్టి సుబ్బారావు (ఫ్రీడమ్ ఫైడర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కామిశెట్టి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ఆయన తమ్ముళ్లు కామిశెట్టి

రాజారావు, కామిశెట్టి రవికుమార్ డాక్టర్ మాచినేని రామకృష్ణతో నిర్వహించిన ఉచిత

ఆరోగ్య అవగాహన సదస్సును ఆమె జ్యోతిప్రజాల్వన చేసి మాట్లాడారు. డాక్టర్మాచినేని జనరిక్ మందులు లేకుండా ఎంతో మంది ప్రాణాలు కాపాడినట్లు వివరించారు. తమ ఇంట్లో వంట మనిషిగా పని చేస్తున్న సుబ్బారావు ప్రోత్సాహకంతో తాను కూడా మాచినేని డైట్ను అనుసరించి సుమారు 12 కిలోల వరకు బరువు

తగ్గినట్లు వివరించారు. మెడికల్ మాఫీయా మొత్తం వీఆర్కే మీద దాడులు చేసిన ఆయన తన డైట్తో ఎంతో మంది ప్రాణాలు కాపాడినట్లు తెలియజేశారు. తాను నిత్యం జిమ్ లో గంటన్నర మేర వ్యయామం చేసిన ప్రతి రోజు తప్పకుండా వీఆరకేడైట్ను అనుసరిస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు హార్మోన్ లీన్ బ్యాలెన్స్కోసం మాచినేని డైట్ను అనుసరించాలని సూచించారు

### వంటిల్లే వైద్యశాల.. ఇల్లాలే వైద్యురాలు...

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఆసుపత్రిలో వైద్యులు ఇచ్చే అనవసరమైనమందులు వాడకుండా వంటిల్లే వైద్యశాల.. ఇల్లాలే వైద్యురాలు అనే నినాదంతో

డైట్ను అనుసరించి రోగాలను నివారించుకోవాలని ప్రకృతి ప్రేమికుడు, డైట్ గురుడాక్టర్ మాచినేని రామకృష్ణ తెలిపారు. ఉచిత ఆరోగ్య అవగాహన సదస్సులోభాగంంగా అధిక బరువు, డయాబెటిస్, బీపీ,

థైరాయిడ్, పీసీఓడీ సంతానలేని, ఆస్.ఫాటీలివర్, కిడ్నీ స్టోన్స్, మైగ్రేన్, గురక, స్పాండిలైటిస్, క్యాన్సర్, జాయింట్ పెయిన్స్తదితర దీర్ఘకాలిక వ్యాధులు సోకే లక్షణాలను ఆయన వివరించారు. ఆసుప్రతికి వెళ్లకుండా మందులు వాడకుండా వంటింట్లో దొరికే సాధారణమైన ఔషధాలు, మనం తీసుకునే ఆహార జాగ్రత్తలు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తదితరవాటిపై వీరమాచనేని రామకృష్ణ అవగాహన కల్పించారు. ఎటువంటి దీర్ఘకాలికవ్యాధులతో బాధపడుతున్న ఆసుప్రతిలో

ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తమ

వ్యాధులను నివారించే పద్ధతులను వివరించారు. ఆనంతరం సదస్సుకు హాజరైన

రోగులు, ప్రజల సందేహాలను డాక్టర్ మాచినేని రామకృష్ణ నివృత్తి చేశారు. ఎమ్మెల్యే

మాలోతు రాందాస్ నాయక్, మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, మార్కెఫెడ్ మాజీ

'వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు,

శీలం వెంకటనర్సిరెడ్డి, పొదిలి హరినాథ్. పాలేటి నర్సింహరావు. పమ్మి ఆశోక్, ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో 25శాతం వాటా కల్పించాలి**
- **ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నగదు, రూ. 25,000 పెంక్షన్ అందించాలి**
- **ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి : టి.యు.ఎఫ్**




భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్.27/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్ డిమాండ్ చేశారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ నందు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ మంజూర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టియుఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నగదు మరియు రూ.25000/- పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో 25శాతం వాటా కల్పించాలని, ఉద్యమ కళాకారులను సాంస్కృతిక కళాశాలరథిలో ఉద్యోగాలు కల్పించాలని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ఉచిత వైద్యం, విద్య మరియు రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ కమిటీలలో ఉద్యమకారులకు స్థానం కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి10 వేల కోట్లతో బడ్జెట్లో ప్రవేశపెట్టాలని, తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించుతూ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉద్యమ నాయకుడైన కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోవడం వల్లనే నేడు అధికారాన్ని కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కేసరి రవీందర్ స్వేరో, ఉద్యమ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పప్పు సుబ్బారావు, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, గొడ్ల మోహన్రావు, ఎస్ డి సమి, నాగేశ్వరరావు, కట్ట అయిలయ్య, వేల శ్రీను, గడ్డం సీతారాములు, ఆకుల రాములు, మౌలాలి, మురళీకృష్ణ, అప్పలనాయుడు, బుడగం రవికుమార్, సురేష్ నాయక్, జక్కుల రాజకుమార్, సంపత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు న్యాయవాదులుగా రాణించాలి :

**ప్రజల హక్కులను అణగదొక్కబడుతున్న మహిళలకు అండగా నిలబడాలి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సుధ..**




ఖమ్మం/అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఐలు ) తెలంగాణ రాష్ట్ర తృతీయ మహిళా కన్వెన్షన్ సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్డులోని సప్తపది ఫంక్షన్ హాల్ లో "రాజ్యాగ పరిరక్షణలో మహిళల పాత్ర "అంశంపై ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సుధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా వున్న మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అదే విధంగా మహిళలు న్యాయవాదులుగా రాణించాలని, ప్రజల హక్కులను ప్రధానంగా అణగదొక్కబడుతున్న మహిళలకు అండగా నిలబడాలని కోరారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగంలో మహిళలకు వున్న హక్కులు, రక్షణ గురించి ప్రసంగించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఏఐఎల్ యు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఐలు న్యాయవాదుల పక్షాన నిత్యం పనిచేస్తున్నదని, మహిళా న్యాయవాదులు కోర్టులలో ఎదుర్కొంటున్న సమస్యలను మహిళా న్యాయమూర్తి దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. సెమినార్ కు ఐలు మహిళా కన్వీనీర్ చందాల శైలజ అధ్యక్షత వహించారు.రెండో రోజు జరిగిన మహాసభలో రాష్ట్రంలో మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపైసమస్యల పై,భవిష్యత్ కార్యాచరణ పై ప్రతినిధులు చర్చించారు. చివరగా కొత్త కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనీర్ గ శ్రీమతి చందాల శైలజ, కో కన్వీనర్లుగా మోతుకూరి వనజ, ఎల్లావుల మంజులత, పి. రామలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాలలో ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్లు ఏడునూతల శ్రీనివాస రావు, జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు రాష్ట్ర కోశాధికారి ఎన్నంశెట్టి వేణుగోపాల రావు, రాష్ట సహాయ కార్యదర్శి మందడపు శ్రీనివాస రావు, రాష్ట కమిటీ సభ్యులు పొనుగోటి కిషన్ రావు, రిసెప్షన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నల్లమల నవీన్ చైతన్య, మీసాల వెంకటేశ్వర్లు, ఐలు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలు ఖమ్మం పట్టణ కమిటీ కార్యదర్శి బీ. కిషోర్ పాల్గొన్నారు బిఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (%ఖఅశ్రీబ%) ఖమ్మం జిల్లా కమిటీ...

# 4 కోట్ల 74 లక్షలతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి





- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
- **యడవల్లి గ్రామంలో 13 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు..**
- **ముదిగొండ మండలంలో సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి..**

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

4 కోట్ల 74 లక్షల రూపాయలతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి ముదిగొండ మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

చిరుమర్రి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో చిరుమర్రి నుండి వెంకటాపూర్ వరకు చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణ పనులకు, ముదిగొండలో ఒక కోటి రూపాయలతో ఖమ్మం కోదాడ ఆర్.అండ్ బి. నుండి రాఘవపురం వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వెంకటాపురం గ్రామంలో 3 కోట్ల 40 లక్షలతో వెంకటాపురం నుండి లక్ష్మీపురం(వై) వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, యడవల్లి గ్రామంలో యడవల్లి నుండి కట్టకూర్ వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, మాధాపురం గ్రామంలో 5 కోట్ల 80 లక్షలతో చేపట్టిన మాదాపురం నుండి యడవల్లి వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం ఎప్పుడు జరిగిన ఈ గ్రామం నుంచే ప్రారంభించామని, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని, గత ప్రభుత్వాలు సహకరించని నేపద్యంలో ఆశించిన అభివృద్ధి జరగలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో యడవల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలతో నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి ద్వారా మనందరికీ సుఖ: శాంతులు కలగాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేసామని, వీటిని వినియోగించుకుని దేవాలయాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. యడవల్లి నుంచి మాదాపూర్ వరకు 8 కోట్ల రూపాయలతో బీటి రోడ్ నిర్మాణం, పాఠశాలకు 40 లక్షలు మంజూరు చేసామని అన్నారు. 13 కోట్ల అభివృద్ధి పనులు యడవల్లి గ్రామంలోనే జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. దీపావళి తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రారంభిస్తామని గ్రామాలలో పేదల వివరాలను సేకరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 105 వ ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చెయ్యండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ..**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :

ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి %ంఎ% సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు. ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య అధ్యకతన జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనది అని ఏఐటీయూసీ లో లాల లజపతి రాయ్, నెహ్రు, వివి గిరి, సుభాష్ ఛంద్ర బోస్, సరోజని దేవి, భగత్ సింగ్, డాంగే, ఇంద్ర జిత్ గుప్తా. బర్ధన్, గురుదస్ దాస్ గుప్తా. లాంటి గొప్ప వారు ఏఐటీయూసీ లో నాయకత్వం వహించారు అని అన్నారు. ఈ సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికులు కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఏఐటీయూసీ 104 ఏళ్ళు పూర్తి చేసుకొని 105 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు కు సిద్ధం అవుతుంది అని జిల్లా మొత్తం అన్ని కార్మిక అడ్డలు వద్ద జెండా ఆవిష్కరణ లు చెయ్యాలి అని కార్యకర్తలు కు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలు ని 4 కోడ్ లుగా మార్చి హక్కులు లేకుండా యాజమాన్యం లకు తొత్తు లుగా చట్టాలు మార్పులు చేశారు అని ఆరోపించారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మి నారాయణ. సలిగంటి శ్రీనివాస్,వట్టికొండ మల్లికార్జుజన రావు. యూసుఫ్, గోనే మణి, విజయ లక్ష్మి, వి మల్లికార్జన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, విపక్షాల మాయలో పడొద్దు, అనుమానాలు అసలే వద్దు ...బీపీ నాయక్



ఖమ్మం/ వైరా అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

ఓట్లేసి మాకు గెలిపించిన ప్రజలకు సుస్థిర సంక్షేమ అభివృద్ధి పాలనా అందించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ అన్నారు. ఎన్నో ఏండ్ల నుండి ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలందరికీ ఆకాంక్షలను నెరవేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, అందుకు అనుగుణంగానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం కుల, మత, ప్రాంత మరియు పార్టీ బేధాలు ఏమీ చూడకుండా నిష్పక్షపాతంగా పారదర్శకంగా అత్యంత నిరుపేదలకు ఇల్లు వచ్చే విధంగా పనిచేస్తుందని, విపక్షాలు లేనిపోని పరిస్థితులు సృష్టించి గందరగోళాన్ని సృష్టించాలని చూస్తున్నాయని,లబ్ధిదారులు విపక్షాల మాయలో పడొద్దని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని. ఎలాంటి ఆందోళన, అనుమానాలు లేకుండా ఉండాలని భరోసానిచ్చారు. ఇందిరమ్మ మాట ప్రకారం పేదరికాన్ని నిర్మూలిస్తాం, పేదలందరికీ ఇళ్ళు ఇస్తామనేది కాంగ్రెస్ ధ్యేయమనిలి అన్నారు.

# డి.ఎ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగుల కృతజ్ఞతలు...

**ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ఞతలు**

తెలిపిన ఉద్యోగ జెఏసి నేతలు

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్ఞతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్ధిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్ధిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసోపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు.

అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర %జీూజ జఅఎవ ఎష్ఞుఅతీఎఖఅ% దేవరకొండ సైదులు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఎస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...





**ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే ...**

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాద్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# క్రీడాకారులకు లయన్స్ క్లబ్ చేయూత



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) అక్టోబర్ 27:

స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో క్రీడలు, క్రీడాకారుల పట్ల వారి చేయూత ను మరోమారు చాటుకున్నారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి స్వతహాగా క్రీడాకారులు, క్రీడలు క్రీడాకారులకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం ఇస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి పోటీల కు ఎంపిక కాబడిన ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 17 వాలీబాల్ బాలురు మరియు బాలికల జట్లకు క్లబ్ ఆధ్వర్యంలో జెర్సీ లను ప్రత్యేకంగా రూపొందించి అందజేయడం జరిగింది . క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి క్రీడాకారులకు జెర్సీ లను అందచేసారు. అలాగే రాష్ట్ర స్థాయిలో నెగ్గి జిల్లా పేరు ప్రఖ్యాతులు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అడ్మినిస్ట్రేటర్ కటంగూరి రాంగోపాల్ రెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ గంద్ర శ్రీకాంత్, పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి సారంగపాణి, వాలీబాల్ జిల్లా బాధ్యులు బాబు, వెంకన్న, కోచ్ జీవన్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే తెలంగాణకు మనుగడ

- **రక్షణ విషయంలో రాజీ పడేది లేదు**
- **ఉద్యోగుల సంక్షేమంలో వెనకాడం**
- **సీ అండ్ ఎండీ బలరాం నాయక్**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 27 అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే తెలంగాణకు మనగడని సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీ నునావత్ బలరాం నాయక్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాత్రి జూబ్లీ ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ అండ్ ఎండి మాట్లాడుతూ సింగరేణి లోనే %ాజూ%-1 మొదటి ఓపెన్ కాస్ట్ అని దానిని అప్పటి ముఖ్య మంత్రి వర్యులు వెంగల్ రావ్ గారు ప్రారంభించారని తదుపరి %చీ=% గారు పృథ్వి బంజన్ యంత్రం ప్రారంభించి అనేక ఏళ్ళు అద్భుతంగా సింగరేణి ఉత్పత్తి లో మంచి పాత్ర పోషించిందని తెలిపారు. భవిష్యత్తులో కొత్త బ్లాక్ లు మరియు నూతన ఓపెన్ కాస్ట్ లు తీసుకువచ్చి 70.2 నుండి 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పూర్తి సహకారం తో సింగరేణి సంవత్సరం అన్ని రకాల లో అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో , డైరెక్టర్ (పా)జీ. వెంకటేశ్వర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ , ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, ప్రాజెక్టు ఆఫీసర్ నాలజాల రాధాకృష్ణ, ప్రాజెక్టు ఇంజినీర్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లు పంపిణీ..





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 27( అక్షరంన్యూస్)

బోనకల్: అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, చేప పిల్లల పంపిణీ, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను పంపిణీ చేశారు.

ముందుగా తూటికుంట్ల గ్రామంలో పర్యటించి తూటికుంట్ల నుండి గోవిందాపూర్ (ఎల్) వరకు సి.ఆర్.ఆర్. నిధులు 3 కోట్ల 95 లక్షల వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బ్రాహ్మణ పల్లి గ్రామంలో రాపల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు 2 కోట్ల 45 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కలకోట గ్రామంలో ఆళ్లపాడు నారాయణ పురం రోడ్డు నుండి కలకోట నారాయణ పురం రోడ్డు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బోనకల్ మండలంలోని రెండు లక్షల చేప పిల్లల పంపిణీలో భాగంగా కలకోట పెద్ద చెరువులో లక్ష ఇరవై ఒక్క వేల చేప పిల్లలను విడుదల చేయుటకు చేప పిల్లల పంపిణీ చేసి మంత్రి ప్రారంభించారు.

కలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేసి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య కవచ రక్షక కిట్లను అందించడం జరుగుతుందని, గీత కార్మికుల క్షేమం గురించి, ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి కాటమయ్య రక్షక కవచ కిట్టును రూపొందించడం జరిగిందని అన్నారు.

అనంతరం చిరునోముల గ్రామంలో పర్యటించి 3 కోట్ల 20 లక్షలతో చిరునోముల నుండి డబ్బాకుపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండలానికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గణేష్, ప్రజా ప్రతినిధులు, బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఎక్సైజ్ అధికారులు, గౌడ సంఘం ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం ఎన్టిపిసి లో అనారోగ్య కారణంతో మరణించిన పలు కుటుంబాలకు ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పరామర్శించారు.ఆ కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నారు వారిని ఓదార్చి మీ కుటుంబానికి నేనున్నానని భరోసా ఇచ్చారు

ఎమ్మెల్యే వెంట మహంకాళి స్వామి అసిఫ్ భాష. భరత్ గౌడ్ కత్తెర మల్ల రమేష్ తదితరులు ఉన్నారు.

## యాదవల సదర్ సమ్మేళనం కార్యక్రమంను ప్రభుత్వం అధికారికంగా ఉత్సవంలా నిర్వహిస్తుంది ..

**అని ప్రకటించినందుకు....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు...**

**టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్**





ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లో ఘనంగా జరిగిన సదర్ ఉత్సవాలలో ముఖ్య అధితులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి యాదవ్ , స్పీకర్ ప్రసాద్ కుమార్ , మంత్రి పొన్నం ప్రభాకర్ , మాజీ ఎంపీ అంజనకుమార్ యాదవ్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ తదితర యాదవ సోదరులు పాల్గొన్నారు .

## కరచాలనం ముద్దు...

- **బొకేలు... శాలువాలు వద్దు..**
- **నేరుగా వచ్చి పుట్టిన శుభాకాంక్షలు తెలిపే వారికి మంత్రి పొంగులేటి సూచన...**
- **సమాజ, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 27( అక్షరంన్యూస్)

ఖమ్మం : బొకేలు... శాలువాలు వద్దని... కరచాలనమే ముద్దని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పుట్టినరోజు సందర్భంగా సోమవారం (రేపు) తనను నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే మిత్రులు... శ్రేయోభిలాషులు... అభిమానులు... నాయకులు.... కార్యకర్తలందరూ అవేమి లేకుండానే రావాలని సూచించారు. బొకేలు... శాలువాలు.. మెమోంటోలు... కేక్ లకు అయ్యే ఖర్చులను సమాజ, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. అనవసరమైన ఖర్చులను తగ్గించాలన్నారు. ఆయా ప్రాంతాల్లోనూ హంగు ఆర్భాట కార్యక్రమాలను తగ్గించుకుని, పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, పేద ప్రజలకు వస్త్రాల పంపిణీ, మెడికల్ క్యాంపు, రక్తదాన, అన్నదాన కార్యక్రమాలంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క తన అభిమాని దీనిని గమనించాలని కోరారు.

## దుర్గాదేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న డిజిఐడిసి మాజీ చైర్మన్



సంగారెడ్డి / జహీరాబాద్ / సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామంలో ఆదివారము శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న డిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్ వారితో పాటు కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారెడ్డి వెంకట కృష్ణ రెడ్డి సతీష్ గౌడ్ చంద్రప్ప నియోజకవర్గ నాయకులు బిజీ సందీప్ మధుసూదన్ రెడ్డి ప్రవీణ్ సాగర్ శ్రీకాంత్ సాయితేజ దుర్గాభవాని ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భయపెడుతున్న గ్రామ సింహాలు



సంగారెడ్డి / జహీరాబాద్ / సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్ : -ఝరాసంగం గ్రామంలో ప్రతి వీధిలో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి ఎప్పుడు ఎటు నుంచి ఎవరిపై దాడికి పాల్పడతాయో ఏ హాని తలపెడతాయో భయంగా ఉంది వాటి భారీ నుంచి బడికి వెళ్లే చిన్నపిల్లలను ప్రజలను కాపాడండి అని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. గ్రామంలో శునకాల బెడద ఎక్కువైందని రోడ్లపై వెళ్లే వారిని వెంబడిస్తున్నాయని చెప్పారు.. దీంతో ప్రజలు పిల్లలను స్కూళ్లకు పంపాలంటే భయాందోళన చెందుతున్నారు గ్రామపంచాయతీ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఝరాసంగం గ్రామంలో అశ్రఫ్ అలీ అనే వ్యక్తిపై వీధి కుక్కులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి వారం రోజుల ముందు మధ్యాహ్నం హోటల్ పని మీద బయటకు వెళ్లిన ఇంటికి వస్తుండగా వీధి కుక్కలు కరిచాయి. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. దీంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలు



జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్ : -

ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా భారీ గుంతలు ఏర్పడ్డాయి నిత్యం అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రయాణిస్తున్న పట్టించుకోవడంలని స్థానికులు, వాన దారులు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గత కొన్ని రోజుల కింద కురిసిన భారీ వర్షాలకు చెన్నప్ప పాటిల్ కాలనీ సమీపంలో మరియు గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో భారీ గుంతలు వున్నాయ్ నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారు అని అధికారులు ప్రజాప్రతినిధుల చర్య తీసుకుని తక్షణమే మరమతుల చేయాలని స్థానికులు ప్రయాణికులు కోరుతున్నారు.

## హిందీ విభాగంలో డాక్టరేట్ రావడం సంతోషంగా ఉంది

**- రూపాదేవి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 27/ అక్షరం న్యూస్ : తాను హిందీ భాషకు చేసిన సేవలను గుర్తించి హిందీ విభాగానికి తనకు డాక్టరేట్ ఇవ్వడం సంతోషంగా ఉందని శివరాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ రూపాదేవీ అన్నారు. శివరాంపల్లికి చెం దిన రూపాదేవి హిందీ విభాగంలో డాక్టరేట్ అందుకు న్నారు. ప్రస్తుతం రూపాదేవి శివరాం పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ



స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. 'రాజేంద్ర యాదవ్ కె కథా సాహిత్య మే చేతనా కే ఆయాం' అనే అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేయగా.. ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని శారద తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెకు అభి నందనలు తెలిపారు. పరిశోధనకు పూర్తి సహకారం అందించిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గైడ్లకు రూప ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా విద్యుత్ శాఖ అధికారులు..

ఖమ్మం/వైరా అక్టోబర్ 27 (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నునూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైరా విద్యుత్ శాఖ డిఈ బి. శ్రీనివాసరావు , ఏడిఈ. కిరణ్ కుమార్, ఏఈ పి. సుందర్ కుమార్,మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపలు అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్నారు.



# వ్యాన్ కేబుల్ వైర్ కి తాకి అంబేద్కర్ చౌరస్తా లో రాత్రి మూడు గంటల పాటు విధ్యుత్ కి అంతరాయం

- వ్యాన్ - కేబుల్ వైర్ తాకటం వలన డిష్ వైర్ తెగి
- కరెంట్ వైర్ల మీద పడడం తో మూడు గంటల పాటు
- అంబేద్కర్ చౌరస్తా లో విద్యుత్ కి అంతరాయం
- ఎంతో శ్రమించి విద్యుత్ పునరుద్దరణ చేసిన విద్యుత్ సిబ్బంది
- విద్యుత్ సిబ్బంది కృషిని కొనియాడిన స్థానికులు
- చొప్పదండి పట్టణంలో మనుషులకు, వాహనం లకి తాకేట్టు ఇస్తారీతిన వేసిన కేబుల్ వైర్లు
- కొన్ని ప్రదేశం లలో తక్కువ ఎత్తులో వున్న కేబుల్ వైర్లు
- ఇంకా ఒక్కొక్క దగ్గర విద్యుత్ స్తంభాలకి ప్రమాద కరంగా ఊగులాడుతూ వున్న ఈ కేబుల్ వైర్లు
- గతం లో కూడా కేబుల్ వైర్ల వలన పలు ప్రమాదం లు జరిగి
- పలువురు గాయపడి, విద్యుత్ వైర్లు తాకటం తో ఒకరిద్దరు చనిపోయిన సంఘటనలు కూడా వున్నాయి.



చొప్పదండి /కరీంనగర్ అక్టోబర్ 27(అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో కేబుల్ వైర్ కి వ్యాన్ తగలడము తో డిష్ వైర్ తెగి కరెంట్ వైర్ల మీద తో మూడు గంటల పాటు అంబేద్కర్ చౌరస్తా లో విద్యుత్ కి అంతరాయము కలిగింది.

అక్కడ వున్న స్థానికులు అక్షరం ప్రతినిధి తో చెప్పిన వివరాల ప్రకారం ఆరున్నర గంటల సమయం లో ప్రధాన రహదారి పై వెళ్తున్న వ్యాన్ అంబేద్కర్ చౌరస్తా కి రాగానే వ్యాన్ కేబుల్ వైర్ కి తగలడముతో విద్యుత్ వైర్ తెగి కరెంట్ వైర్ల మీద పడడం తో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. వెంటనే స్థానికులు విద్యుత్ సిబ్బంది కి సమాచారం ఇవ్వగానే, స్పందించిన విద్యుత్ సిబ్బంది వచ్చి ట్రాన్స్ ఫారం కి ఫీజు వేసినా కూడా విద్యుత్ రాకపోయే సరికి ట్రాన్స్ఫారమ్ ని చెక్ చేయగా ట్రాన్స్ఫరం కాలిపోయిందని నిర్దారణ కి వచ్చిన విద్యుత్ సిబ్బంది రాత్రి సమయం అయినప్పటికీ అప్పటికప్పుడు అదనంగా వున్న విద్యుత్ ట్రాన్స్ఫరం ని తీసుకువచ్చి ఎంతో శ్రమించి పది గంటల ముప్పై నిమిషం ల సమయం లో విద్యుత్ ని పునరుద్దరించారు. దాదాపు రాత్రి ఏడు గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరా కోసం ఎంత గానో శ్రమించిన విద్యుత్ సిబ్బందిని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానికంగా వున్న ప్రజలు ఎంతో మెచ్చుకుని వారి కృషిని కొనియాడారు.

చొప్పదండి పట్టణంలో మనుషులకు, వాహనం లకి తాకేట్టు ఇస్తారీతిన కేబుల్ వైర్లు వేసినారు. కొన్ని ప్రదేశాల్లో అయితే తక్కువ ఎత్తులోనే ఈయొక్క కేబుల్ వైర్లు ప్రమాదకరం గా వున్నాయి. ఇంకా కొన్ని ప్రదేశాలలో అయితే కేబుల్ వైర్లు విద్యుత్ స్తంబానికి కట్టి విద్యుత్ స్తంభం దగ్గరనే ఈయొక్క కేబుల్ వైర్ల చుట్టని అక్కడే వైర్లు ఊగులాడి కింద పడి వుంటున్నాయి.గతం లో కూడా కేబుల్ వైర్ల వలన పలు ప్రమాదం లు జరిగి పలువురు గాయపడి, విద్యుత్ వైర్లు తాకటం తో ఒకరిద్దరు చనిపోయిన సంఘటనలు కూడా వున్నాయి. ఇప్పటికయినా విద్యుత్ అధికారులు, మునిసిపల్ యంత్రాంగం ఈయొక్క కేబుల్ వైర్లు ఇస్థారీతిన్ విద్యుత్ స్తంబాలకి కడుతున్న కేబుల్ సంస్థలకి నోటీసులు ఇచ్చి విద్యుత్ ప్రమాదం లు జరగకుండా చూసి ప్రజలు ప్రమాదం లకు గురి కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## బీజేఎంసీ ప్రశాంత్‌నగర్ కాలనీలో నూతన కమిటీ సభ్యులకు సహకరిస్తా - మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 27/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతన కమిటీ సభ్యులకు తాను అందుబాటులో ఉంటానని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ అన్నారు. ఆదివారం నూతన కమిటీ సభ్యులు మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు కాలనీల కమిటీలతో సమన్వయం చేసుకొని పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు చక్రవర్తి, ఉపాధ్యక్షులు అనిల్, మధు, ప్రధాన కార్యదర్శి విజయ్ ఠాకూర్, సలహదారులు అప్కరల్లి పెంటారెడ్డి, కుసుమ జ్యోతి, కాలనీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడ దుర్గామాత ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 27/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ అతి పురాతన దుర్గామాత ఆలయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు పునరుద్ధరించడం సంతోషంగా ఉందని కొలన్ సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, ఎమ్.రామేశ్వరరావులు అన్నారు. ఆదివారం హైదర్ గూడలోని అతి పురాతనమైన దుర్గామాత దేవాలయాన్ని పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా గణపతి, నవగ్రహ పూజ, అభిషేకం, హెూమం చేసి గర్భాలయంలో ఉన్న పురాతన విగ్రహాన్ని గోమాత ద్వారా తీయడం వంటి పూజలను మహేష్ పంతులు, భవాని పంతులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శెట్టి గారి వసంత రావు సుజాత దంపతులు, శెట్టి గారి రమేష్, శెట్టి గారి నరేందర్, మొంగ్ర నరసింహ, భక్త సమాజం అధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, మొంగ్ర కొమురయ్య, వనం నరసింహ,ఎమ్. మధు, సవాద విజయ్ కుమార్, మ్యాడం జెవంత్, కుమ్మరి కళావతి, సిహెచ్ రవి, శ్రీను, కె.హరి, శ్రీశైలం, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడుదాం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

ఆదివారం రోజున చొప్పదండి మండల ప్రజా సంఘాల సమన్వయ కమిటీ విస్తృత సమావేశం స్థానిక చొప్పదండి మండల కేంద్రంలో సిఐటియు ఆఫీసులో కామ్రేడ్ గంగిపెల్లి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై, కార్మికులపై అనేక పెనుబారాలు మోపిందని, కార్మికులు అనేక సంవత్సరాలు నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసి, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చింది. దీనివలన కార్మికులపై అనేక బారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ రైతాంగానికి వ్యతిరేకమైన నల్ల చట్టాలకు ను తీసుకువచ్చింది కొద్దిమంది పెట్టుబాడుదారులకు ప్రయోజనాలు కోసం కోట్ల మంది పై మోయలేని భారం మోపిందని అన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాలు అన్ని కలిసి పోరాడవలసిన అవసరం ఉన్నది అని తెలిపారు. అనంతరం నూతన చొప్పదండి మండల ప్రజాసంఘాల సమన్వయ కమిటీ వేశారు.

## చొప్పదండి మండల ప్రజాసంఘాల కన్వీనర్ గా గంగిపల్లి కుమార్ ఎన్నిక



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల ప్రజాసంఘాల కన్వీనర్ గా గంగిపల్లి కుమార్ ఎన్నిక అయినారు. చొప్పదండి మండల ప్రజా సంఘాల సమన్వయ కమిటీ విస్తృత సమావేశం స్థానిక చొప్పదండి మండల కేంద్రంలో సిఐటియు ఆఫీసులో కామ్రేడ్ గంగిపెల్లి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈయొక్క సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి ముఖ్య అతిథులుగా జరిగాయి.

అనంతరం చొప్పదండి మండల ప్రజాసంఘాల సమన్వయ కమిటీ వేశారు.

ప్రజాసంఘాల కన్వీనర్ గా గంగిపల్లి కుమార్, కమిటీ సభ్యులుగా శేఖరు, జి మల్లేశం, వసంత, శంకరన్న, శ్రీనివాస్ ను ఎన్నుకొన్నారు.

## వనపర్తి జిల్లా కొత్తకోట మునిసిపల్ వార్డ్ ఆఫీసర్ పై దాడిని ఖండిస్తూ నిరసన



**నిరసన వ్యక్తం చేసిన చొప్పదండి మునిపాలిటీ సిబ్బంది**

చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మునిసిపల్ కార్యాలయం లో శనివారం రోజున వనపర్తి జిల్లా కొత్తకొట మునిసిపల్ వార్డ్ ఆఫీసర్ జయరామ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలుపుతూ, ఈయొక్క సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలోని వార్డు ఆఫీసర్లు అందరు భోజన విరామ సమయం లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసారు. అకారణంగా, అహంకార పూరిత ధోరణి తో తోటి వార్డు ఆఫీసర్ ను కొట్టి ఈ సంఘటనకు కారణమైన వనపర్తి జిల్లా కొత్తకొట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ ను చట్టరీత్యా శిక్షించాలని, అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. తదనంతరం చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి సుధాకర్ పటేల్, వార్డ్ అధికారులు సాగర్ మహేష్ లక్ష్మయ్య వీరేశం,కొమురయ్య ,సుధాకర్, మల్లయ్య,లలిత, రమాదేవి, జ్యోతి,ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుల పైసలు రాళ్లపాలు , ప్రభుత్వ సొమ్ము నీళ్లపాలు

- దాదాపు పది లక్షల పై నిధులతో నిర్మించిన
- మరుగుదొడ్లు,మూత్ర శాలలు నిర్వినియోగం
- ఇకనైనా అందుబాటులోకి తేవాలని కోరుతున్న ప్రజలు
- అంబేద్కర్ చౌరస్తాలోని బస్ స్టేషన్ బయట ప్రాంతంలో కూడా
- ఒకటి ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

ప్రతి మున్సిపాలిటీలోనూ రెండు గాని,మూడు మరుగుదొడ్లు- మూత్రశాలలు ఏర్పాటు చేయాలని గత కెసిఆర్ ప్రభుత్వం లోని మునిసిపల్ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా శాఖ అధికారుల ఒత్తిడి మేరకు చివరికి చొప్పదండిలో కేవలం ఒకే ఒక్క మరుగుదొడ్డి మూత్రశాలని చొప్పదండిలోని స్థానిక మండల తహసిల్దార్ ఆఫీసు గేటు బయట ఏర్పాటు చేసినారు.ఈ యొక్క మరుగుదొడ్లు- మూత్రశాలల నిలయాన్ని ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిరంతరాయంగా ఎప్పుడూ కూడా దీన్ని ఉపయోగించిన సందర్భాలు లేవు. ఈ యొక్క సౌచాలయాన్ని మొదట జీతం కింద ఒక వ్యక్తికి అప్పగించినారు.కానీ తర్వాత కాలంలో అతనికి జీతం కాకుండా ఈ సౌచాలయానికి వచ్చిన ప్రజల నుండి డబ్బు తీసుకోమని , ఇలా తీసుకున్న డబ్బు ద్వారానే నీ యొక్క వేతనం కింద జమ చేసుకో అని చెప్పడంతో అతను రోజు ఈ యొక్క సౌచాలయాన్ని శుభ్రపరచడం అదేవిధంగా మెయింటెన్ చేయడం చేసినాడు. కానీ ఈ యొక్క సౌచాలయం ఎందుకో గాని ఉపయోగంలోకి రాకపోవడం వలన అతనికి నిలవారీగా ఇచ్చే వేతనంలో సగం కూడా అతనికి సౌచాలయానికి వచ్చే ప్రజల నుండి తీసుకున్న డబ్బులు వేతనంలో సగం కూడా జమ కాకడ పోవడం వలన వారు కూడా ఈ యొక్క సౌచాలయం మీద అంత దృష్టి పెట్టలేదు. కావున ఇప్పటికైనా చొప్పదండి మునిసిపాలిటీ పాలకవర్గం సౌచాలయాన్ని మైంటైన్ చేసే అతనికి ఈ యొక్క సౌచాలయానికి వచ్చే ప్రజల నుంచి తీసుకున్న డబ్బులు నుండి వచ్చే ఆదాయం తీసుకోమని కాకుండా అతనికి నెలవారిగా కొంత వేతనం ఇచ్చే విధంగా ఏర్పాటు చేసినట్లయితే అతనికి కూడా సౌలభ్యంగా ఉంటుంది .అదేవిధంగా రోజు ఓపెన్ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ యొక్క సౌచాలయం దగ్గరలోనే తహసిల్దార్ ఆఫీస్ ,మండల ప్రజా పరిషత్ ఆఫీస్ , పోలీస్ స్టేషన్ ఇవన్నీ ఉండడం వలన మండలంలోని, మండలం నుంచి వచ్చే ప్రజలకు ఈ యొక్క మరుగుదొడ్డి ముత్రశాలలు ఎంతో సౌకర్యంగా ఉంటాయి. ఇకనైనా చొప్పదండి మునిసిపల్ పాలకవర్గం ఈ యొక్క సౌచాలయానికి వెంటనే వేతనం మీద పని చేసే వ్యక్తిని నియమించాలని ,అంతేకాకుండా రోజు ఈ యొక్క సౌచాలయాన్ని తీసే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రజలు అదేవిధంగా కార్యాలయాలకు వచ్చే ప్రజలు కూడా కోరుచున్నారు.

అలాగే చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాకు చౌరస్తాలో బస్ స్టేషన్ ప్రాంగణంలో ఒక మరుగుదొడ్డి మూత్రశాలల నిలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609